జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

సంపుటి 7 సంచిక 65 | హైదరాబాద్, మే 21 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

# వడ్లమ్మినా.. పైసలు వస్తలే..!

## వడ్ల పైసల కోసం రైతులకు తప్పని ఎదురుచూపులు

## ట్యాబ్‌లో ఎంట్రీకి ఆలస్యం చేస్తున్న నిర్వాహకులు



కామారెడ్డి, : వరికోతలు షురూ అయిన్నుంచి రైతులకు అరిగోస తప్పడం లేదు. అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని,పెట్టిన లాగోడి పైసలన్న వస్తే చాలనుకున్న రైతులకు ఎదురుచూపులే దిక్కవుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో రైతులకు వడ్లమ్మిన పైసలు రావడంలో డిలే అవుతోంది. ప్రధానంగా కాంట పెట్టిన తర్వాత సంబంధిత రైతు వివరాలు, అతడి నుంచి సేకరించిన ధాన్యం వివరాలు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలి. అప్పడు ట్రక్‌షీట్ జనరేట్‌అవుతుంది. ఈ ప్రాసెస్ డిలే అవుతుండడంతో సకాలంలో రైతుల అకౌంట్‌లో డబ్బులు జమ కావడం లేదు. క్షేత్రస్థాయిలో ఆఫీసర్ల పర్యవేక్షణ లేక కాంటా అయిన తర్వాత కూడా సెంటర్లలో రైతుల వివరాలు ట్యాబ్‌లో ఎంట్రీ చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**10 నుంచి 12 రోజులు పడుతుంది..**

కొనుగోలు సెంటర్లలో కాంటా పెట్టిన తర్వాత రైతుల వివరాలు వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ చేస్తే ట్రక్‌షీట్‌జనరేట్‌అవుతోంది. ఆ తర్వాత రైస్‌మిల్లులో అన్ లోడ్ చేస్తే, వీళ్లు అక్‌నాలెడ్జ్‌మెంట్ ఇవ్వాలి. ఆ తర్వాత రైతుల అకౌంట్లో పైసలు పడ్తాయి. కాంట పెట్టిన 24 గంటల్లో రైతుల అకౌంట్లలో పైసలు జమ చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. కాంటా అయిన 3 నుంచి 5 రోజుల వరకు కూడా సిబ్బంది ట్యాబ్‌లో ఎంట్రీ చేయడం లేదు. ఎంట్రీ తర్వాత పైసలు అకౌంట్లలో జమ అయ్యేందుకు మరో వారం పడుతోంది. మొత్తం మీద కాంటా చేసిన 10 నుంచి 12 రోజుల వరకు పైసలు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటాం..**

సెంటర్లలో వడ్లు అమ్మిన రైతులకు సకాలంలో పైసలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. కాంటా అయిన వెంటనే ట్యాబ్‌లో ఎంట్రీ జరగాలి. **(మిగతా 2లో..)**

# సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశమైన మాస్టర్ కీ ఛానల్ బోర్డు డైరెక్టర్లు...

## త్వరలో శాటిలైట్ ఛానల్ గా మాస్టర్ కీ...

- బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక ఛానల్ మాస్టర్ కీ మాత్రమే...
- ఛానల్ పబ్లిక్ ఇష్యూ కి వెలుతున్న తరుణంలో మాస్టర్ కీ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు దిశానిర్దేశం...
- డైరెక్టర్‌లకు కలిగే లాభాలను వివరించిన ప్రముఖ సిఎ అభినయ్ ఎనుమల...






హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పాటైన మాస్టర్ కీ ఛానల్ త్వరలో శాటిలైట్ ఛానల్ గా మార్పు చెందుతున్న తరుణంలో ఛానల్ డైరెక్టర్ లకు దిశానిర్దేశం చేశారు ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు.బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మాస్టర్ కీ టి వి ఛానల్ సమావేశంలో ఛానల్ త్వరలో శాటిలైట్ ఛానల్ గా మారుతున్న సందర్భంగా నూతన డైరెక్టర్లను ఎంపిక చేసే విధానం గురించి చర్చిస్తూ, వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రముఖ సి ఎ, కంపెనీ సెక్రటరీ అభినయ్ ఎనుమల ముఖ్య అతిధిగా హాజరై ఛానల్ పబ్లిక్ ఇష్యు కి వెళ్లడం గురించి వివరిస్తూ ప్రస్తుత డైరెక్టర్ ల అనుమానాలను నివృత్తి చేస్తూ వారి ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్బంగా అభినయ్ మాట్లాడుతూ మాస్టర్ కీ ఛానల్ షేర్లను కొనేవారికి కలిగే లాభాలను వివరించారు. ఇప్పుడే ఛానల్ లో పెట్టుబడి పెట్టిన వారికి ఛానల్ ఐ పి ఒ స్టేజ్ కి వెళ్లేముందు పెట్టుబడి పెట్టేవారికంటే అధిక మొత్తంలో లాభాలు పొందుతారన్నారు. షేర్ మార్కెట్ లో ఐ పి ఒ కి ఎప్పుడు వెళ్తారో, ఈ పి ఎస్ స్థాయి దాటాక షేర్ ల విలువ ఎలా పెరుగుతుందో అందరికి వివరణాత్మాకంగా విశ్లేశించారు.మాస్టర్ కీ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ ఛానల్ ప్రతీ యేటా లాభాలలో ఉందని, త్వరలోనే ఛానల్ కు స్వంత భవనం, శాటిలైట్ ఛానల్ గా మారనున్నదని,ఈ ఛానల్ ప్రజలందరిదని నియోజకవర్గం వారీగా అందరిని యజమానులను చేస్తున్న ఏకైక ఛానల్ మాస్టర్ కీ ఛానల్ అన్నారు. **(మిగతా 2లో..)**



## హైదరాబాద్‌కు అలియంట్ గ్రూపు..

**9 వేల కొత్త ఉద్యోగాలు: మంత్రి కేటీఆర్**

హైదరాబాద్: అమెరికాకు చెందిన అలియంట్ గ్రూపు సంస్థ .. హైదరాబాద్‌లో కొత్త సెంటర్‌ను ఏర్పాటు చేయున్నది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ రంగంలో అలియంట్ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆ కంపెనీకి చెందిన సీఈవో ధవల్ జాదవ్‌ను హూస్టన్‌లో మంత్రి కేటీఆర్ కలిశారు. కన్సల్టింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పవర్‌హౌజ్‌గా పేరుగాంచిన అలియంట్ గ్రూపు .. హైదరాబాద్‌లోని బీఎఫ్‌ఎస్‌ఐ రంగాన్ని బలోపేతం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంలో ఆ సంస్థ కొత్తగా 9 వేల మందిని రిక్రూట్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ట్యాక్స్, అకౌంటింగ్, ఆడిట్ సర్వీస్, ఐటీ టెక్నాలజీకి చెందిన యువతకు ఇదొక సదావకాశం అవుతుందని మంత్రి తెలిపారు. బీఎఫ్‌ఎస్‌ఐ పరిశ్రమకు హైదరాబాద్ నగరం కేంద్ర బిందువుగా మారుతోందని, అలియంట్ సంస్థ తీసుకున్న నిర్ణయం ఆ నగరంపై ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని చూపుతుందని మంత్రి తన ట్వీట్‌లో వెల్లడించారు.

# రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలపై కేసీఆర్ సమీక్ష



హైదరాబాద్ : రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ప్రతిపాదనలపై సీఎం అధికారులతో చర్చిస్తున్నారు.రాష్ట్రం ఈ 9 ఏండ్లలో సాధించిన విజయాలను ప్రతిబింబించేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. జూన్ 2న ప్రారంభమై 21 రోజులపాటు కొనసాగనున్న ఉత్సవాల ప్రణాళికను సిద్ధం చేసేందుకు శుక్రవారం సచివాలయంలో మంత్రి హరీశ్‌రావు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. మంత్రులు మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గత 9 ఏండ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ ఉత్సవాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని, జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఉత్సవాలపై రూపొందించే డాక్యుమెంటరీల గురించి సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఆయా శాఖలు సాధించిన విజయాలను చాటిచెప్పేలా శాఖలవారీగా డాక్యుమెంటరీలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ప్రమాణస్వీకారం..



కర్ణాటక : ప్రజాపాలన ప్రతినిధి: కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మరో ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వారిలో జి. పరమేశ్వర్ (ఎస్సీ), కేహెచ్ మునియప్ప (ఎస్సీ), కేజే జార్జ్ (మైనార్టీ – క్రిస్టియన్), ఎంబీ పాటిల్ (లింగాయత్), సతీష్ జార్కిహెూళి (ఎస్టీ – వాల్మీకి), ప్రియాంక్ ఖర్గే (ఎస్సీ), రామలింగారెడ్డి (రెడ్డి), బిజెడ్ జమీర్ అహ్మద్ ఖాన్ (మైనార్టీ –ముస్లీం)లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణస్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీతో పాటు ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. వారిలో తమిళనాడు సీఎం స్టాలిన్, బీహార్ సీఎం నితీశ్ కుమార్, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్, హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్‌సింగ్, జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, పుదుచ్చేరి సీఎం రంగస్వామి ఉన్నారు. వీరితోపాటు సీనియర్ పొలిటీషియన్‌లు శరద్‌పవార్, వామపక్ష నాయకులు సీతారాం ఏచూరి, డీ.రాజా, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్, పీడీపీ అధ్యక్షురాలు, జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ, నేషనల్ కాన్ఫరెన్స్ సీనియర్ నేత, జమ్ముకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా, సినీనటుడు కమల్‌హాసన్ తదితరులు ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

జై భీమ్




రిజర్వేషన్స్ కావాలా....?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కావాలా....?
ఆలోచించండి!
➤ 1951 లో ఇండియా జనాభ 37 కోట్లు
➤ 2021 ఇండియా జనాభా 139 కోట్లు
➤ 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి BC 41% ,SC 20%, ST 9%, OC 30%
➤ ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి

# త్వరలో శాటిలైట్ ఛానల్ గా మాస్టర్ కీ...



















(మొదటి పేజీ తరువాయి)

కంటెంట్ ఓనర్, ఛానల్ డైరెక్టర్ లు నేరెళ్ల కోటేశ్వరరావు, భిక్షమయ్య, ఆరేపల్లి రాజేందర్ లు మాట్లాడుతూ మీడియా ప్రాముఖ్యత ప్రతీ ఒక్కరు గుర్తించాలని, అంబేద్కర్ చెప్పినట్లు రాజ్యాధికారం సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధించినట్లు అన్నారు. ఇంకా వెనకబడ్డాం అని చెప్పకుండా అభివృద్ధి సాధించే దారులు అన్వేషించాలన్నారు. ఆరోజుల్లో ఛానల్ లు లేకున్నా పత్రికలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు. నేడు పార్టీ లకు అనుసంధానంగా పత్రికలను వాడుకుంటున్నారని, బహుజనుల కోసం శివ భాగ్యారావు గొప్ప నమ్మకంతో రాజ్యాధికారం సాధించే దిశగా పత్రిక, చానళ్లను నడుపుతున్నారన్నారు. మన గోడు చెప్పుకోవడానికి ఉపకరించే మన ఛానల్ ను మనమే అభివృద్ధి చేసుకోవాలన్నారు. మాస్టర్ కీ ఛానల్ ఒక లక్ష్యం తో ఏర్పడిందని బహుజన రాజ్యాధికారమే ఛానల్ ఏకైక లక్ష్యం అన్నారు.

కటికల క్రాంతి కుమార్ ఛానల్ లో డైరెక్టర్ లు అయ్యే వారు పొందే లాభాలను వివరించారు. వారి వారి ప్రాంతాలలో సమస్యల పరిష్కారానికి ఛానల్ యజమానులుగా కృషి చేయాలన్నారు. యాడ్ లలో 50 శాతం లాభాన్ని, నైపుణ్యంను బట్టి గౌరవ వేతనం కూడా ఇవ్వబడుతుందన్నారు. ఇప్పటివరకు తెలంగాణ లో ఆరుగురు, ఆంధ్రప్రదేశ్ లో పదిహేడు మంది డైరెక్టర్ లుగా అయ్యారని తెలిపారు.

మాస్టర్ కీ టీవీ ఛానల్ లో డైరెక్టర్స్ ని
ఈ క్రింది విభాగాల నుంచి తీసుకుంటారన్నారు.

1. ప్రతి కులం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను
తీసుకొనబడును.
2. ఒక్కొక్క డిపార్ట్ మెంట్ నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ
నాయకులను తీసుకొనబడును.
3. సమస్యల గురించి పోరాడే ఒక్కొక్క సోషల్ విభాగం నుంచి ఒకర్ని లేక
అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
4. మైనార్టీస్, ముస్లిం, క్రిస్టియన్, బుద్ధిస్ట్ మొదలగు వారి నుంచి ఒకర్ని లేక
అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
5. అభ్యుదయ వాదుల నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ
నాయకులను తీసుకొనబడును.
6. ఒక్కొక్క పార్లమెంట్ నుంచి లేక జిల్లా నుంచి ఒక్కొక్క స్టాఫ్ రిపోర్టర్ ని
తీసుకొనబడును.
7. మహిళలు & N.G.Oల నుండి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ
నాయకులను తీసుకొనబడును.
8.యూత్ సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి ఎక్కువ
నాయకులను తీసుకొనబడును.
9. కార్మిక సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి నాయకులను తీసుకొనబడును.

మాస్టర్ కీ టీవీ ఛానల్లో డైరెక్టర్ గా ఉండదలచిన వారు
చేయాల్సిన పనులు....

1. డైరెక్టర్ కావలసిన వ్యక్తి కంపెనీలో రెండు లక్షల విలువ అంతకంటే ఎక్కువ కలిగిన షేర్స్ కట్టి ఉండవలెను
2. డైరెక్టర్ కావలసినవారు కనీసం కోటి రూపాయలు విలువ గలిగిన ఏ R10 ముఖ విలువ వాటాలను సొంత నిధుల ద్వారా గాని లేక బంధుమిత్రుల దగ్గర నుండి సేకరించి వారి పేర్ల మీద వాటాలు తీసుకొనవలెను.
3. వాటాలు కనీసము పదివేల రూపాయల నుండి ఎంత విలువ వరకైనా వాటాలు తీసుకోవచ్చును.
4. మన కంపెనీ 2026 తర్వాత పబ్లిక్ ఇష్యూ కు వెళ్లడానికి సిద్ధం అవుతున్నాం.
5. మీరు తీసుకున్న వాటాలు 2026 పబ్లిక్ ఇష్యూ తర్వాత, మార్కెట్లో 2026 తర్వాతనే అమ్ముకొనవలెను.
6. డైరెక్టర్ కి ఇచ్చిన టార్గెట్ ను నాలుగు నెలల్లో పూర్తి చేయవలెను. పూర్తి చేయలేని ఎడల తదనుగుణంగా పదవి ఇవ్వబడును.

మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్లుగా చేరిన
వారికి కలిగే లబ్ది...

1. నాలుగు నెలల్లో టార్గెట్ పూర్తి చేసిన వారికి ప్రపోషనేటుగా 5 లక్షల రూపాయలు పారితోషకం ఇవ్వబడును.
2. ఒక్కొక్క డైరెక్టర్ కి ఒక్కొక్క ప్రాంతం కేటాయించి వారికిచ్చిన ప్రాంతం నుండి వారు రిపోర్టర్స్ ని పెట్టుకోవచ్చు. అక్రిడేషన్ కార్డు కూడా రికమెండ్ చేయవచ్చు.
3. ఒక్కొక్క డైరెక్టర్ కి ఒక్కో ప్రాంతాన్ని కేటాయించి ఆ ప్రాంతం యొక్క వార్తలను / స్టోరీస్ ని వారి ఆశయాలకి అనుగుణంగా పంపించి, టెలికాస్ట్ చేపించవచ్చును.
4. డైరెక్టర్స్ ద్వారా వచ్చిన అడ్వర్టైజ్మెంట్ రెవిన్యూ లో 50% ఇవ్వబడును.
5. డైరెక్టర్ కి ఉన్న టెక్నికల్ ఎబిలిటీస్ ని బట్టి వారికి గౌరవ వేతనం ఇవ్వబడును

ఈ కార్యక్రమం లో మాస్టర్ కీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తో పాటు ఆరేపల్లి రాజేందర్, నేరెళ్ల సత్యనారాయణ,బిక్షమయ్య, ఎస్. రామకృష్ణ,కుసుమ భోగరాజు,



డాక్టర్ పద్మా శర్మ,షఫీయా బేగం,కెన్ని బాబు, ఓబూరి నాగేశ్వరరావు, కటికల క్రాంతి కుమార్, నేరెళ్ల సత్యనారాయణ,గంగారాం, సేనాపతి,యు. ప్రభాకర్ రావు, పి. నారాయణ,రహీం, దేవదాసు,జి. గంగయ్య,రాజ్ కుమార్, మాస్టర్ కీ ఛానల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# వడ్లమ్మినా.. పైసలు వస్తలే..!

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు రైతులు వారి పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఇవ్వాలి. కాంట కాగానే ఎంట్రీ చేసేలా చూస్తున్నాం.

**పరిస్థితి ఇలా...**

జిల్లాలో ఈ సీజన్‌లో 3.50 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు అమ్మకానికి వస్తాయని ఆఫీసర్లు అంచనా వేశారు. 321 సెంటర్లలో కొనుగోళ్లు జరుగుతున్నాయి. బుధవారం నాటికి రూ.388.69 కోట్ల విలువైన 1,88,685 మెట్రిక్ టన్నుల వడ్లు సేకరించారు. రూ.262.02 కోట్ల విలువైన 1,27,193 మెట్రిక్ టన్నులకు సంబంధించిన వివరాలను ట్యాబ్‌లో ఎంట్రీ చేశారు. 1,16,168 మెట్రిక్‌టన్నుల వడ్లకు సంబంధించి ట్రక్‌షీట్లు జనరేట్ అయ్యాయి. వీటి విలువ రూ.239.31 కోట్లు మాత్రమే. ఇప్పటి వరకు 1,04,368 మెట్రిక్ టన్నుల వడ్లకు సంబంధించి రూ.215 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమయ్యాయి. ఇంకా రూ.174 కోట్ల అమౌంట్ పెండింగ్‌లో ఉంది.

# ఇంగ్లీషులోనూ ప్రాక్టికల్స్

హైదరాబాద్, మే 20, :తెలంగాణలోని ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలకు బోర్డు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంగ్లిష్ సబ్జెక్టులోనూ ప్రాక్టికల్స్‌ను ప్రవేశపెడుతున్నారు. ఇప్పటి వరకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులకు మాత్రమే ప్రాక్టికల్స్ ఉండేవి. కొత్త విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ అమలు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఇంగ్లిష్ రాతపరీక్షకు 80 మార్కులు, ప్రాక్టికల్స్‌కు 20 మార్కులు కేటాయించనున్నారు.కొత్త విద్యాసంవత్సరంలో పలు సంస్కరణలు అమలుచేయాలని గత నవంబరులో జరిగిన ఇంటర్ బోర్డు పాలకమండలి నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో ఇంగ్లిషులో ప్రాక్టికల్స్ అమలు ఒకటి. విద్యార్థులు ఇంగ్లిష్‌లో మాట్లాడేలా తీర్చిదిద్దాలని, దానివల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రాక్టికల్స్‌కు సిలబస్ కూర్పుపై భాషా నిపుణులతో బోర్డు అధికారులు చేసిన కసరత్తు దాదాపు పూర్తి కావొచ్చింది. ప్రయోగ పరీక్షల్లో భాగంగా తరగతి గదిలో విద్యార్థులతో ఇంగ్లిష్‌లో మాట్లాడిస్తారు. దైనందిన జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాలు చెప్పి.. ఇంగ్లిష్‌లో ఎలా మాట్లాడతారో పరీక్షిస్తారు. ఇందుకు సంబంధించిన నిపుణులు విధివిధానాలు రూపొందిస్తున్నారు. వాటికి సంబంధించిన పుస్తకాలనూ ముద్రించాలని భావిస్తున్నారు. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు వైవా తరహాలోనే ఈ పరీక్ష ఉంటుందని ఒకరు వ్యాఖ్యానించారు. జూనియర్ కళాశాలల తరగతులు ప్రారంభమయ్యే నాటికి ప్రాక్టికల్స్‌పై ఇంటర్ బోర్డు స్పష్టత ఇవ్వనుందిఇంటర్‌లో సెకండ్ లాంగ్వేజ్ సబ్జెక్టులైన తెలుగు, సంస్కృతం, హిందీ తదితరాల సిలబస్ మార్చాల్సి ఉంది. అయితే ఈ విద్యాసంవత్సరంలో ఫస్టియర్, వచే ఏడాది(2024-25)లో సెకండియర్ పాఠ్యపుస్తకాలు మార్చాలని బోర్డు నిర్ణయించింది. నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా భాషా విధానం మారింది. దానిపై జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్‌టీ) కసరత్తు చేస్తోంది. వచ్చే విద్యాసంవత్సరం లాంగ్వేజ్ సబ్జెక్టులకు కొత్త సిలబస్ రావొచ్చని అంచనాకు వచ్చిన అధికారులు ఈ ఏడాది ఇక్కడ మార్పు చేస్తే ఇబ్బంది అవుతుందని బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్‌కు సూచించినట్లు సమాచారం. దీంతో ప్రస్తుతానికి సెకండ్ లాంగ్వేజ్‌ను పాత సిలబస్ ప్రకారమే బోధించనున్నారు.

# చనిపోతున్నకోళ్లు... కొండెక్కిన చికెన్



హైదరాబాద్, మే 20, :వాతావరణ పరిస్థితుల్లో మార్పుల వల్ల చికెన్ ధరలు ఆకాశాన్నంటున్నాయి. ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాలు పడగా.. గత వారం రోజులుగా ఎండలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు చేరుకుంటున్నాయి. వాతావరణంలో వచ్చే హెచ్చుతగ్గుల వల్ల కోళ్లు మృత్యువాత పడుతుండటంతో.. దీని ప్రభావం చికెన్ ధరలపై పడుతుందికేవలం నెల రోజుల వ్యవధిలోనే చికెన్ ధరలు బాగా పెరిగాయి. ఏప్రిల్ 1న కేజీ చికెన్ ధర రూ.154 ఉండగా.. ఇప్పుడు రూ.200కిపైగా చేరుకుంది. శుక్రవారం మార్కెట్‌లో స్కిన్‌తో కూడిన చికెన్ ధర కేజీ రూ.213 ఉంది. ఇక స్కిన్‌లెస్ చికెన్ ధర నెల క్రితం కేజీ రూ.175 ఉండగా.. ఇప్పుడు రూ. 243కు చేరుకుంది. ఏప్రిల్ 1న రూ.84గా ఉన్న ఫామ్ చికెన్.. గురువారం నాటికి రూ.125కు పెరిగింది.స్కిన్‌తో కూడిన చికెన్ ధర ఏప్రిల్ 1న రూ.154, ఏప్రిల్ 15న రూ.175, మే 1న రూ.186 ఉండగా.. మే 18 నాటికి రూ.213కి పెరిగింది. ఇక స్కిన్‌లెన్ చికెన్ కేజీ ధర ఏప్రిల్ 1న రూ.175, ఏప్రిల్ 15న రూ.200, మే 1న రూ.211, మే 18న రూ.243గా ఉంది. ఫామ్ చికెన్ ధర ఏప్రిల్ 1న రూ.84, ఏప్రిల్ 15న రూ.95, మే1వ తేదీన రూ.106 ఉండగా.. మే 18వ తేదీకి రూ.124కి చేరుకుంది. వాతావరణంలో ఆకస్మిక మార్పుల వల్ల కోడిపిల్లల్లో 40 నుంచి 60 శాతం మరణాలు జరుగుతున్నాయని, చికెన్ ధరలు పెరగడానికి ఇదే కారణమని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. కోళ్ల ఫీడ్, రవాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయని, ధరలు పెరగడానికి అది కూడా ఒక కారణమని చెబుతున్నాయి. ప్రతి ఏడాది కూడా వేసవిలో చికెన్ ధరలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు కూడా అదే కంటిన్యూ అవుతుందని అంటున్నారు.చికెన్ ధరలు క్రమక్రమంగా పెరుగుతుండటం నాన్ వెజ్ ప్రియులకు మింగుడుపడటం లేదు. ఆదివారం వచ్చిందంటే చాలు.. చికెన్ షాపుల ముందు నాన్‌వెజ్ ప్రియులు క్యూ కడతారు. మిగతా రోజుల్లో కూడా నాన్ వెజ్ విక్రయాలు భారీగా జరుగుతూ ఉంటాయి. ఇప్పుడు చికెన్ ధరలు భారీగా పెరగడంతో కొంతమంది తక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తోన్నారు. రేట్లు భారీగా ఉండటంతో కొంతమంది సామాన్యులు కొనుగోలు చేసేందుకు కూ?డా వెనకడుగు వేస్తోన్నారు.

# రైలు నం. 12862 మహబూబ్‌నగర్ - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ ను జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి







మహబూబ్‌నగర్, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర సాంస్కృతిక , పర్యాటకం మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, 20 మే 2023 వ తేదీన మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ నుండి రైలు నం. 12862 మహబూబ్‌నగర్ – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, స్పోర్ట్స్ యూత్ సర్వీసెస్ మరియు ఆర్కియాలజీ మంత్రి గౌరవ శ్రీ .వి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్ నగర్ ఎంపీ గౌరవ శ్రీ ఎం. శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గౌరవ శ్రీమతి స్వర్ణ సుధాకర్ రెడ్డి, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ కె .సి నర్సింలు : డివిజినల్ రైల్వే మేనేజర్ శ్రీ శరత్ చంద్రయాన్, మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా శ్రీ జి. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, కొత్తగా మహబూబ్‌నగర్–విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ పాలమూరు ప్రాంత ప్రజలను నేరుగా కాచిగూడతో పాటు కాజీపేట, వరంగల్, విజయవాడ, ఏలూరు, సామర్లకోట, దువ్వాడ తదితర ముఖ్యమైన నగరాలను కలుపుతుందని అన్నారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే కనెక్టివిటీ అది రోడ్‌వేలు అయినా లేదా రైల్వేలైనా చాలా ముఖ్యం. రైల్వే మౌలిక సదుపాయాలు, విద్యుదీకరణ, ప్రయాణీకుల సౌకర్యాల సదుపాయం మరియు మెరుగైన రైలు కనెక్టివిటీ పరంగా ఇటీవలి సంవత్సరాలలో తెలంగాణ ప్రాంతంలో రైలు అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కనెక్టివిటీని మెరుగుపరిచే దిశగా కేంద్రం సికింద్రాబాద్, మహబూబ్‌నగర్‌ల డబ్లింగ్ కోసం రూ. 1400 కోట్లు వెచ్చించిందని అని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, అన్ని విధాలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో త్వరలో ఉచిత వై–ఫై సౌకర్యం కల్పిస్తామని శ్రీ జి. కిషన్ రెడ్డి తెలియజేసారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ. 720 కోట్లతో పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు . ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్‌ను విమానాశ్రయాలతో సమానంగా ఆధునిక సౌకర్యాలు, సౌకర్యాలతో అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించేలా చర్లపల్లిలో శాటిలైట్ టెర్మినల్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైలు నం. 12861/12862 విశాఖపట్నం – కాచిగూడ – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌ను మహబూబ్‌నగర్ వరకు పొడిగించడం వల్ల ఈ ప్రాంత ప్రజలు నేరుగా వరంగల్, ఖమ్మం, రాయనపాడు (విజయవాడ), ఏలూరు, రాజమండ్రి, అన్నవరం, విశాఖపట్నం వరకు వెళ్లేందుకు మార్గం సుగమమైందని అన్నారు . ఈ రైలు మహబూబ్‌నగర్ మరియు విశాఖపట్నం రెండు స్టేషనలనుండి సౌకర్యవంతమైన రాత్రి ప్రయాణ సౌలభ్యాన్ని అందిస్తుంది. ప్రయాణికులు ఉదయం వేళల్లో సౌకర్యవంతంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ రైలు ఏసి 2 టైర్, ఏసి 3 టైర్, స్లీపర్ క్లాస్ మరియు జనరల్ కోచ్‌లతో కూడిన రిజర్వ్‌డ్ మరియు అన్‌రిజర్వ్ సెగ్మెంట్ ప్రయాణికుల అవసరాలను కూడా తీర్చనుంది .

## యంజల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేతుల మీదుగా వికలాంగులకు రైల్వే పాసులు



ఇబ్రహింపట్నం మే తేది 20 ప్రజాపాలన ప్రతినిధి: వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి అధ్వర్యంలో అబ్దుల్లా పుర్ మెట్టు మండలం తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని యంజాల్ లో జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పైన జులై లో 10న జరిగే డిల్లీ లో జంతర్ మంతర్ దగ్గర దర్న కార్యక్రమానికి అందరు తరలిరావలని కోరారు అనంతరం యంజల్ కౌన్సిలర్ దర్శన్ చెతుల మీదుగా వికలాంగులకు రైల్వే పాసులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అబ్దుల్లా పుర్ మెట్టు మండల అధ్యక్షుడు అంతటి మహేష్ గౌడ్ మండల ఉపాధ్యక్షుడు ఇడుకుల వీరేశం యంజాల్ అధ్యక్షురాలు చేక్క విజయ హంసమ్మ లక్ష్మమ్మ రాజయ్య శ్రీశైలం పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ జరుగుతున్న ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలి

**సిపిఎం రాష్ట్ర సభ్యులు రవికుమార్**



ఆసిఫాబాద్ జిల్లా మే20 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమాజంలో రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రములో ఎండలు మండిపోతున్నాయని, రోజుకు పదుల సంఖ్యలో కూలీలు వడదెబ్బతో మృతి చెందుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో మంచినీటి సరఫరా, మజ్జిగ పంపిణీ చేయాలన్నారు. ఉపాధి కూలీ డబ్బులు కూడా గత అక్టోబర్, నవంబర్, డిసెంబర్, నెలలలో జరిగిన పనుల డబ్బులు ఇప్పటికీ రాలేదన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులు చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా ఆదివాసి గిరిజన సంఘం, సిపిఎం రాష్ట్ర నాయకత్వం, ఎమ్మెల్సీ నర్సింగ్ రెడ్డి కృషి ఫలితంగా అటవీ శాఖ అధికారులు ప్రభుత్వం 2016 నుండి ఇవ్వడానికి సిద్ధపడి ముందుగా ఆసిఫాబాద్ జిల్లా నుండే ప్రారంభించిందని, ఇప్పటికీ చాలామంది లబ్ధిదారులకు జోనల్ అకౌంట్లో పడ లేదన్నారు. వెంటనే బోనస్ చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కూశణ రాజన్న, జిల్లా సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, అల్లూరి లోకేష్, ముంజం శ్రీనివాస్,ఆనంద్, రాజ్ కుమార్, అశోక్,లు పాల్గొన్నారు.

## బీసీలకు 65 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి



మంచిర్యాల టౌన్, మే 20, ప్రజాపాలన: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ బిజెపి మూడు ప్రధాన పార్టీలు బీసీ లకు 65 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని బీసీ సంఘాల ఐక్యవేదికగా శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీ జనాభా ఉంటే రాష్ట్రంలో బీసీల ఓట్ల శాతం 54.75 శాతం ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న బీసీల ఓట్లతోనే సాధ్యం అన్న విషయాన్ని అధికార ప్రతిపక్ష పార్టీలు విస్మరిస్తున్నాయి అని అన్నారు. బీసీ లను కేవలం ఓట్లు వేసే ఏంత్రాలుగానే చూస్తున్నాయి ఈ పార్టీలు దేశానికి స్వతంత్రం వచ్చి75 సంవత్సరాలు అవుతిన్న రాష్ట్ర జనాభాలో అర శాతం ఉన్న వెలుమలు, నాలుగు శాతం ఉన్న రెడ్లు రాష్ట్రాన్ని 75 సంవత్సరాలుగా పాలిస్తున్నారు అని అన్నారు. ఏ పార్టీ అయితే బీసీల పక్షాన నిలబడుతుందో ఆ పార్టీ కె బీసీలు అండగా ఉంటారు , ఏ పార్టీ అయితే బీసీలను విస్మరిస్తుందో ఆ పార్టీ కి గుణపాఠం చెప్పక తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్ కో కన్వీనర్ సంగం లక్మన్ మెదరి సంఘము జిల్లా అధ్యక్షులు సూరినేని కిషన్ యాదవ సంగం రాష్ట్ర కార్యదర్శి గడ్డం సతీష్ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నస్పూరి అఖిల్ రాసమల్ల కుమార్ ఇన్నారం కిరణ్ సమ్ము రాజన్న కంచర్ల కొమురయ్య అల్లే మహేష్ కీర్తి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలి

## జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



అసిఫాబాద్ జిల్లా మే 20 (ప్రజాపాలన,ప్రతినిధి) : యువత చదువుతోపాటు క్రీడల్లోనూ ముందుండాలని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలు భాగంగా శనివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటి లోని భీమన్న స్టేడియంలో జిల్లా ఎస్పీ వాలీబాల్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ ముందుండాలని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రధాన పాత్ర పోషించాలని, క్రీడల్లో రాణించే యువతకు తమ వంతుగా సహాయం అందించడానికి ముందుంటామన్నారు. ఆటను ఒక జీవన విధానముల భావించారని, పట్టుదల,,శ్రమ, ప్రయత్నంతో ఏదైనా సాధించవచ్చు అన్నారు. మొదటి బహుమతిగా రూ 15,116, రెండో బహుమతి రూ 10,116, ల నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో ఆలదించారు. ఈ పోటీల కోసం కృషి చేసిన డీఎస్పీ శ్రీనివాస్, రెబ్బెన సిఐ నరేందర్, ఎస్సై భూమన్న లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి జిఎం దేవేందర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం

**మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్**




జన్నారం, మే 20, ప్రజాపాలన: ఈనెల 24న మంచిర్యాల జిల్లా కేతన్ పల్లిలో గౌడ సంఘం ఆత్మీయ సమ్మెళనానికి నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ ముఖ్యఅతిథిగా ఈ ఆత్మీయ సమ్మెళనంలో పాల్గొంటారన్నారు. గౌడ సంఘ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మెళనం విజయవంతం చేయాలని కోరారు. ఒక వ్యక్తి తన సొంత అవసరాలకు తాటి, చెట్టు కూల్చి వేయడం వలన ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. తాటి, ఈత చెట్టు కూల్చివేయడం ద్వారా కులవృత్తిదారులు అయిన గౌడ కులస్తులు ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. తాటి, ఈత చెట్టు కూల్చివేసేముందు ప్రభుత్వ అనుమతులు పొందలని కోరారు. గౌడ సంఘ కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ గౌడ ఆత్మీయ సమ్మెళనం విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేటి నరేష్ గౌడ్, మండల గీతా కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, రూప్నర్ రమేష్ జన్మదిన వేడుకలు

**మజ్జిగ పంపిణీ లో పాల్గొన్న సీఐ రానా ప్రతాప్**



ఆసిఫాబాద్ జిల్లా మే20 (ప్రజాపాలన,ప్రతినిది) : ఆసిఫాబాద్ జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డా రూప్నర్ రమేష్ జన్మదినం వేడుకలను జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని వినాయక మెడికల్ అండ్ జనరాల్ స్టోర్, రుకుం ప్రహాలద్, అనిశెట్టి సదాశివ్, అధ్వర్యంలో మజ్జిగ పంపినీ చేయడం జరిగింది .దీనికి ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ రాణా ప్రతాప్ , ఎస్సై గంగన్న లు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్యా, జిల్లా యువజన అద్యక్షుడు అవిడపు ప్రణయ్, ప్రధాన కార్యదర్శి సైదం నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు మెగ్రే మోహన్ బులేట్, గడ్డల ప్రణయ్, హిందూ వాహిని సభ్యుడు గడ్డల కరణ్ ,ఆసిఫాబాద్ పట్టణ మెడికల్ అసోస్టిషన్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్**



మంచిర్యాల బ్యూరో, మే 20, ప్రజాపాలన :రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని గాయత్రి పారాబాయిల్డ్ రైస్ మిల్, ఎస్.ఆర్.ఎస్ రైస్మిల్, లక్షెట్టిపేట మండలంలోని శ్రీరామచంద్ర పారాబాయిల్డ్ రైస్ మిల్, శ్రీరామ పారాబాయిల్డ్ రైస్ మిల్, శ్రీ శివరామకృష్ణ ట్రేడర్స్ రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకొని లారీలను తిరిగి పంపించాలని, ఇంటర్మీడియట్ గోదాము నుండి వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో సంబంధిత సొమ్ము జమ చేసేందుకు రైస్ మిల్లర్లు ట్రక్ చిట్, ఓ. ఎం.పి.ఎస్. లో రశీదు తొందరగా ఇవ్వాలని ఆదేశించారు. ధాన్యం దిగుమతి చేసుకోవడంలో ట్రాన్స్పోర్టర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇబ్బందులు కలిగించినట్లయితే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 21, మే 2023

# విభజన రాజకీయాలిక చెల్లవు

నిరంకుశ, అవినీతి, అసమర్ధ పాలన, మతతత్వ రాజకీయాలు చేసేవారికి కన్నడ ఓటరు తీర్పు చెంపపెట్టుగా చెప్పవచ్చు. ఆ రాష్ట్రంలో 80శాతం జనాభా హిందువులే. అయినా, హిందువుల పార్టీగా చెప్పుకునే బీజేపీకి ఎన్నికల్లో భంగపాటు తప్పలేదు. ఇకపై మతతత్వ రాజకీయాలు ఎంతమాత్రం చెల్లనేరవని ఆ రాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. ప్రపంచీకరణ పుణ్యమా అని మనిషి జీవన విధానంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నేటి ఆధునిక యువత కట్టుబాట్లను వీడుతున్నారు. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా మత రాజకీయాలు చేసుకుంటూ కాలం వెల్లదీస్తామంటే బీజేపీని నేటితరం ఉపేక్షించే పరిస్థితి లేదు. బీజేపీ సర్కారు ఏకపక్ష నిర్ణయాల వల్ల అనేక రాష్ట్రాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇన్నేండ్ల బీజేపీ పాలనలో ప్రజలకు మేలు చేసే ఏ ఒక్క మంచి పథకం లేదంటే అతిశయోక్తి కాదు. సమాఖ్య స్ఫూర్తిని విస్మరించి పాలన సాగిస్తున్న మోదీ తీరుతో కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంతగా దెబ్బతిన్నాయి. సింగపూర్, మలేషియా, జపాన్, దక్షిణకొరియా వంటి చిన్నచిన్న దేశాలు సైతం అభివృద్ధితో ప్రపంచంపై తమదైన ముద్ర వేస్తున్నా యి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా, కొదువ లేని మానవ వనరులకు నిలయమైన భారత్ మాత్రం ఆశించిన స్థాయిలో రాణించడం లేదన్నది జగమెరిగిన సత్యం. ప్రపంచమంతా అభివృద్ధి, ఆవిష్కరణలు అంటూ కొత్త తోవన పరుగులు తీస్తుంటే బీజేపీకి మా త్రం ఒక విజన్ అంటూ లేకుండా పోయింది. ఎంతసేపు మతాలు, విభజన రాజకీయాలు, దేవుళ్ల పేరు చెప్పి చిల్లర రాజకీయాలు చేస్తున్నది. టెక్నాలజీ పెరిగి మానవ జీవితంలో.. సమాజంలో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రపంచమే కుగ్రామంగా మారింది. అనేక రంగాల్లో నూతన ఆవిష్కరణలు చోటుచేసుకుంటున్నాయి. నేటియుగంలో చదువు, సాంకేతికత కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ అంశాల్లో మనిషి కావచ్చు, దేశం కావచ్చు వెనుకబడితే ఇక ప్రపంచంతో నిలబడడం కష్టమే. సాంప్రదాయ విధానాలు పట్టుకుని వేళాడడం తప్పు కాదు. కానీ, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోకపోతే మా త్రం వెనకబాటు తప్పదు. ఆధునిక ఆయుధ సంపత్తి సమకూర్చుకోకపోతే దేశ భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది. చుట్టూ శత్రు దేశాలున్న భారత్‌కు ఆధునిక సైనిక పాటవం, ఆయుధాలు చాలా అవసరం. టెక్నాలజీ అప్‌గ్రేడ్, అభివృద్ధి, ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా గొప్పలు చెప్పుకునే బీజేపీకి ఇవేమీ పట్టడం లేదు. ఎంతసేపు మత రాజకీయాలు, హిందూ-ముస్లింల మ ధ్య చిచ్చుపెట్టడం తప్ప దేశాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనే లేదు. సైనికుల త్యాగాల ను సైతం సెంట్‌మెంట్‌కు ఉపయోగించుకుని రాజకీయ లబ్ధిపొందడానికి కూడా ఆ పార్టీ వెనుకాడడం లేదు.

ఒంటెద్దు పోకడలు, నిరంకుశ నిర్ణయాలు మంచికంటే కీడే ఎక్కువ చేస్తాయి. ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న అనేక నిర్ణయాలు వీటిని రుజువు చేశాయి. మనది ప్రజాస్వామిక దేశం. కేంద్రానికి ఎంత బాధ్యత, హక్కులు ఉన్నాయో.. రాష్ట్రాలకు అంతే ఉంటాయి. కానీ, ఇవేవి పట్టించుకోకుండా మోదీ తీసుకున్న, తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలతో మనదేశం ఎంతోనష్టపోతున్నది. నల్లధనం అరికడతామంటూ ఆగమేఘాల మీద పెద్దనోట్లు రద్దుచేశారు. రాత్రికిరాత్రే తీసుకున్న ఈ నిర్ణయంతో దేశ ప్రజలందరూ ఎంతో ఇబ్బందులకు గురయ్యారు. చిన్న, మధ్య తరహా, కుటీర పరిశ్రమలు దెబ్బతిన్నాయి. ఉపాధి అవకాశాలకు భారీగా గండిపడింది. పెద్దనోట్ల రద్దు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదు. దేశంలో ఎవరిని అడిగినా ఇదే విషయం చెబుతారు. కరోనా టైంలో కూడా రాష్ట్రాలను కనీసం సంప్రదించకుండా లాక్‌డౌన్ విధించా రు. దీంతో వలస కార్మికులు పడిన బాధలు వర్ణణాతీతం. వేల కిలోమీటర్లు ఎండల్లో నడి చి ఇంటికి చేరుకోవాల్సి వచ్చింది. ఈ ఘటన నాగరిక ప్రపంచంలో అమానవీయ ఘటనగా చెప్పుకోవచ్చు. ఇది కేంద్ర పాలకుల కర్కశత్వా న్ని తేటతెల్లం చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే బీజేపీ సర్కారు ఏకపక్ష నిర్ణయాల వల్ల అనేక రాష్ట్రాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇన్నేండ్ల బీజేపీ పాలనలో ప్రజలకు మే లు చేసే ఏ ఒక్క మంచి పథకం లేదంటే అతిశయోక్తి కాదు. సమాఖ్య స్ఫూర్తిని విస్మరించి పాలన సాగిస్తున్న మోదీ తీరు తో కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంతగా దెబ్బతిన్నాయి. కేంద్రం సెస్ పేరిట అడ్డగోలు గా దొడ్డిదారిన దోచుకుంటూ తన ఖజానా నిం పుకుంటూ రాష్ట్రాలను విస్మరిస్తున్నది. జీఎస్టీ ఆదాయం పెరిగిందని జబ్బులు చరుచుకుంటున్న కేంద్రం, అన్ని వస్తువులను జీఎస్టీలోకి తెచ్చి ప్రజలపై ఎన్నడూ లేనంత భారం మోపిం ది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి పెట్టుబడులు రెట్టింపు చేసి వ్యవసాయాన్ని భా రంగా మార్చింది. ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మబలికి ఆ హామీని విస్మరించి ఈ దేశ యువతను మో సం చేసింది. తొమ్మిదేండ్ల బీజేపీ పాలనలో ఒక్క భారీ సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు. ఎంతసేపు కార్పొరేట్ల ప్రయోజనాలే లక్ష్యంగా పాకులాడడం తప్ప పేదల గురించి ఆలోచించిన పాపాన పోలేదు. ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రతి యేటా కేంద్ర బడ్జెట్‌లో భారీగా నిధుల కోత పెడుతున్నది. ఫలితంగా గ్రామాల్లో ఉపాధిహామి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, ఎరువులు, విత్తనాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ధరలు పెరగడం తప్ప ప్రజలకు ఉపశమనం కలిగించే ఒక్క మంచి నిర్ణయం తొ మ్మిదేండ్ల మోదీ పాలనలో తీసుకున్నది లేదు. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్ పరం చేయ డం, జాతి వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టడం దర్జాగా సాగుతున్నది. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చుకుని ప్రతిపక్షాలు, ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తూ ఢిల్లీ పెద్దలు పైశాసికానందం పొందుతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా రూపాయి విలువ దిగజారింది. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యమ నిర్మాతగా సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిద్దాం



సుందరయ్య దృష్టిలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం ప్రాతిపదికగా నడిచే క్రమశిక్షణాయుతమైన పార్టీ అన్నిటికన్నా కీలకం. వర్గ పోరాటాలు ప్రజా పోరాటాలు పెంపొందించడం, కార్మిక కర్షక ఐక్యత, పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం, బూర్జువా భూస్వామ్య రాజ్యం శ్రామికవర్గంపై సాగించే నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడటం ఇవన్నీ కూడా ఆ విధమైన క్రమశిక్షణ గల పార్టీపైనే ఆధారపడి వుంటాయి. 1964 నుంచి 1976 వరకూ ఆయన సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన పన్నెండేళ్ల కాలంలో ఈ లక్ష్య సాధనకే ఆయన కృషి చేశారు. సరైన మార్క్సిస్టు, లెనినిస్టు మూలసూత్రాల ప్రాతిపదికన అలాంటి పార్టీ నిర్మాణం కోసం మనం సుందరయ్య వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలి. మన దేశ కమ్యూనిస్టు ఉద్యమ ప్రసిద్ధ నేతల్లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఒకరు. ఉద్యమానికి ఆయన అందించిన అనేకానేక సేవలలో రెండు ప్రధానమైనవి. దీర్ఘకాలం నిలిచి వుండేవి. అందులో ఒకటి పార్టీ నిర్మాణంలో ఆయన నిర్వహించిన పాత్ర. గ్రామసీమలలో వ్యావసాయిక సమస్య పట్ల ఆయన రూపొందించిన మార్క్సిస్టు దృక్పథం. విప్లవాత్మక పార్టీ నిర్మాణంలో ఆయన పాత్ర గురించి ఈ వ్యాసంలో నేను దృష్టి కేంద్రీకరిస్తాను. తాను 1930లో కమ్యూనిస్టునయ్యానని సుందరయ్య స్వయంగా చెప్పుకున్నారు. దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం నియోగించబడిన అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తర్వాత ఆయన నిర్మాణ దక్షత బాగా ప్రస్ఫుటమైంది. యువ సుందరయ్య పార్టీ ఆర్గనైజర్‌గా 1934లో బాధ్యతలలో ప్రవేశించారు. అప్పుడాయన వయస్సు 22. అవిభక్త కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కేంద్ర కమిటీలో ఆయన సభ్యుడయ్యారు. మీరట్ కుట్ర కేసు ఖైదీల విడుదల తర్వాత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ఏర్పడిన తొలి సంఘటిత వేదిక అదే.

కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ప్రాతిపదికన కమ్యూనిస్టు పార్టీని నిర్మించవలసిన అవసరాన్ని తొలిగా గుర్తించిన వారిలో సుందరయ్య ఒకరు. అలాగే పార్టీకి ఒక అఖిల భారత కేంద్రం వుండాలనీ ఆయన అర్థం చేసుకున్నారు. సుందరయ్య లోని ఈ విశిష్టతను కామ్రేడ్ బి.టి రణదివే ఆయన అంతిమ యాత్ర సభలో గొప్పగా చెప్పారు. "పార్టీ మూల సూత్రాల కోసం పోరాటం, మరే అంశం కన్నా పార్టీయే సర్వోన్నత్యం కోసం పోరాటం, పార్టీ విప్లవ క్రమశిక్షణ కోసం పోరాటం ఇవే కామ్రేడ్ సుందరయ్య చేసిన పోరాటాలు. ఇవే ఆయనను పార్టీలో అత్యున్నత నాయకుడుగా నిలిపాయి." కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ స్వరూపంలో కీలకమైన అంశం కేంద్రీకృత ప్రజాస్వా మ్యం. ఈ ప్రాతిపదికపై పోరాటమే కామ్రే డ్ సుందరయ్య, కామ్రేడ్ బసవపున్నయ్య తదితరులు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నిర్మించేలా చేశాయి. సైద్ధాంతిక రాజకీయ నిర్మాణ రంగాలలో రివిజనిస్టు సూత్రాలపై పోరాటానికి నడిపించాయి.

**కేంద్రీకృత ప్రజాస్వామ్యం విశిష్టత**

పార్టీ నిర్మాణంలో కర్తవ్యాలు పేరిట 1967లో రూపొందిన పత్రాన్ని కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ బసవపున్నయ్యలు రాశారు. పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం ఈ పత్రం ఉద్దేశం. కేంద్రీకృత ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ఆ వత్రం ఇలా వివరించింది: మన పార్టీలో పై కమిటీలు పార్టీ సభ్యులతో ఎన్నుకోబడతాయి గనక వారి విశ్వాసం పొందినవారై వుంటారు. అందువల్లనే వారికి పార్టీ వ్యవహారాలు నిర్వహించడానికి అవసరమైన సాధికారత లభిస్తుంది. వ్యక్తి సంస్థ పట్ల విధేయత కలిగి వుండటం, మైనారిటీగా వున్నవారు మెజారిటీకి లోబడి వుండటం, దిగువ కమిటీ పై కమిటీకి లోబడి వుండటం, అన్ని భాగస్వామ్య వ్యవస్థలూ కేంద్ర కమిటీకి లోబడి వుండటం జరగాలి. కేంద్రీకృత అనేది ప్రజాస్వామ్యం నుంచి వేరుగా వుండదు. ఆ ప్రజాస్వామ్యమే దాని ప్రాతిపదికగా వుంటుంది. 'మన పార్టీలో ప్రజాస్వామ్యం అంటే పార్టీ సమావేశాలు జరపడం, సరైన నాయకత్వంలో వాటిని నిర్వహించడం, అవసరమైన సన్నాహాలతో సావధాన చర్చలతో తీర్మానాలు ఆమోదించడం, జాగ్రత్తగా ప్రతిపాదనలు తయారు చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహించడం. మా పార్టీలో ప్రజాస్వామ్యం అంటే నాయకత్వం లేని ప్రజాస్వామ్యం కాదు, కుహనా ప్రజాస్వామ్యం గానీ పార్టీలో అరాచకం గానీ కాదు.''''పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని ఉన్నత ప్రమాణాలకు తీసుకు వస్తేనే ఆ ప్రాతిపదికన పార్టీ నాయకత్వంలో ఉన్నత స్థాయి కేంద్రీకృత నాయకత్వాన్ని సాధించగలం'.

సుందరయ్య దృష్టిలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం ప్రాతిపదికగా నడిచే క్రమశిక్షణాయుతమైన పార్టీ అన్నిటికన్నా కీలకం. వర్గ పోరాటాలు ప్రజా పోరాటాలు పెంపొందించడం, కార్మిక కర్షక ఐక్యత, పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం, బూర్జువా భూస్వామ్య రాజ్యం శ్రామికవర్గంపై సాగించే నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడటం ఇవన్నీ కూడా ఆ విధమైన క్రమశిక్షణ గల పార్టీపైనే ఆధారపడి వుంటాయి. 1964 నుంచి 1976 వరకూ ఆయన సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన పన్నెండేళ్ల కాలంలో ఈ లక్ష్య సాధనకే ఆయన కృషి చేశారు. సరైన మార్క్సిస్టు, లెనినిస్టు మూలసూత్రాల ప్రాతిపదికన అలాంటి పార్టీ నిర్మాణం కోసం మనం సుందరయ్య వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలి.

**దిద్దుకోవలసిన అంశాలు**

కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ప్రాతిపదికన పార్టీ నిర్మాణాన్ని, పని విధానాన్ని పటిష్టం చేసుకోవడం అవసరం. సమిష్టి పని విధానం వ్యక్తిగత బాధ్యత, విమర్శ, ఆత్మ విమర్శ పద్ధతిలో పార్టీ కృషిని వ్యక్తిగత కృషిని సమీక్షించుకోవడం అవసరం. పార్టీ శాఖలలో స్వేచ్ఛగా నిర్మొహమాటంగా చర్చల ద్వారా పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలి. మెజార్టీ అభిప్రాయాన్ని కమిటీ అభిప్రాయంగా అమలు చేయడం మైనార్టీ అభిప్రాయాన్ని కూడా పార్టీ వేదికలలో వినిపించే అవకాశం వుండేలా హామీ కల్పించడం జరగాలి. పార్టీ కేంద్ర కమిటీ జూన్ నుంచి ఆగష్టు మధ్య కాలంలో దిద్దుబాటు కార్యక్రమాన్ని అమలు చేయాలని పిలుపునిచ్చింది. పార్టీ కమిటీల పని పద్ధతులు తీరు కూడా దిద్దుబాటు అంశాల్లో భాగంగా వున్నాయి. కమిటీలు కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతిలో పని చేయిస్తున్నామా లేదా అనేది మనం పరీక్షించుకోవాలి. కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతి నుంచి వైదొలగడం, ఉల్లంఘించడం ఏమైనా జరిగిందా అని నిశితంగా పరిశీలించి తప్పులను ఎత్తిచూపాలి. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం అంటే పార్టీ కామ్రేడ్స్ ఎవరైనా భిన్నాభిప్రాయం వుంటే పార్టీ వేదికలలో వాటిని వెలిబుచ్చేందుకు హక్కు కలిగివుంటారు. అందుకు ఎలాంటి ఆటంకాలు వుండకూడదు. భిన్నాభి ప్రాయాలను తొక్కిపట్టే ప్రయత్నం అనుమతించకూడదు. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాన్ని అన్వయించడం అంటే ఒకసారి నిర్ణయం తీసుకున్నాక మెజార్టీ అభిప్రాయం సమిష్టి నిర్ణయం అవుతుంది. వ్యక్తిగత అభిప్రాయాలు లేదా మైనార్టీ అభిప్రాయం గలవారు కూడా దాన్ని ఆమోదించి అమలు చేయాలి. మైనార్టీ అభిప్రాయాన్ని బేఖాతరు చేయడం గానీ పార్టీ వెలుపల వ్యక్తిగత అభిప్రాయా లు లేదా మైనార్టీ అభిప్రాయం అమలుకు ప్రయత్నించడం కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం. ఇది ముఠాతత్వానికి లేదా గ్రూపులు కట్టడానికి దారితీస్తుంది. అదే సమయంలో నిరంకుశాధికార పద్ధతులు గానీ, వ్యక్తిగత అభిప్రాయాల లేదా మైనార్టీ అభిప్రాయాలను తొక్కిపట్టడానికి ప్రయత్నించడం కూడా కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతులకు వ్యతిరేకమే. పార్టీ నిబంధనావళిలో పొందు పర్చబడిన కేంద్రీకృత ప్రజాస్వామ్యం అన్ని కోణాలనూ అమలు చేసేవిధంగా కమిటీలు పనిచేస్తున్నాయా అనే విషయాన్ని అన్ని కమిటీలు సమీక్షించవలసి వుంటుంది. వ్యక్తిగత ధోరణి, స్వీయ మానసిక దోరణి, నిరంకుశాధికార పోకడలు, ఉదారవాదం కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ఉల్లంఘనకు మూల కారణాలుగా వస్తున్నాయని నిర్మాణంపై కోల్‌కతా ప్లీనం నిర్దిష్టంగా ఎత్తిచూపింది. సమీక్షలో అలాంటివి వున్నాయని గుర్తిస్తే వాటిని దిద్దుకోవడానికి చర్యలు చేపట్టాలి. పార్టీ పనికి వచ్చే కార్యకర్తలను గుర్తించడం వారిని తీర్చిదిద్దడం అనే మరో గొప్ప లక్షణం సుందరయ్యలో వుండేది. తొలి రోజుల్లో ఆయన ఆంధ్ర తెలంగాణలలో పార్టీ శాఖలు స్థాపించడం మొదలుపెట్టినప్పుడు తర్వాత తను పార్టీ కేంద్రంలో ఆర్గనైజర్‌గా బాధ్యతలు అప్పగించబడినప్పుడు ఈ లక్షణం ప్రస్ఫుటమైంది.

**క్యాడర్ విధానం కీలకం**

1967 నిర్మాణ రంగంలో మన కర్తవ్యాలు అనే సిద్ధాంత పత్రం ఆయన ప్రధాన కార్యదర్శిగా వున్నప్పుడే ఆమోదించబడింది. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తల పట్ల సరైన క్యాడర్ విధానం రూపొందించుకోవడంలో వైఫల్యాన్ని ఆ పత్రం సూటిగా పేర్కొంది. మార్క్సిజం, లెనినిజంకే అంకితమైన క్యాడర్ లేకుండా ఒక కమ్యూనిస్టుపార్టీ గాని విప్లవోద్యమం గాని నిర్మించడం సాధ్యం కాదు. ఇందుకోసం భవిష్యత్తులో ఉపయోగపడే పార్టీ కార్యకర్తలను గుర్తించాలి. వివిధ తరగతుల ప్రజలలో పని చేసేందుకు అవసరమైన విధంగా వారిని అభివృద్ధి చేసి శిక్షణ ఇవ్వాలి. పూర్తికాలం కార్యకర్తల, వారి కుటుంబాల కనీస అవసరాలకు తగువిధంగా పార్టీ ఏర్పాట్లు చేయాలి. దురదృష్టవశాత్తూ మనం ఈనాటి అవసరాలకు తగినట్టుగా ఈ క్యాడర్ విధానం అమలుపర్చలేకపోతున్నాం. మన పూర్తికాలం కార్యకర్తలు వివిధ స్థాయిల్లో రాజకీయ నిర్మాణ వ్యవహారాల నాయకులుగా వుండాలి. కాని మన లోపభూయిష్టమైన దృష్టి కోణం కారణంగా చాలామంది కార్యకర్తలు కేవలం పని చేసే (ఉద్యోగస్తులుగా) వారిగా మిగిలిపోతు న్నారు. నాయకత్వ స్థాయి కార్యకర్తలకు అవసరమైన రాజకీయ, సైద్ధాంతిక స్థాయి లేకుండా పోతున్నది. అందువల్ల పార్టీ నిర్మాతగా సుందరయ్య పని విధానం నుంచి నేర్చుకోవలసిన ఒక అతి ముఖ్యమైన పాఠం పార్టీ క్యాడర్‌ను పెంపొందించడం, తీర్చిదిద్దడం. ఆయన వేసిన బాటలో ముందుకు సాగుదాం. సిపిఐ(ఎం)ను, కమ్యూనిస్టు ఉద్యమాన్ని శక్తివంతం చేసి ముందుకు నడిపించేందుకు మనం చేసే పోరాటంలో మనం సుందరయ్య అందించిన ఈ మహత్తర వారసత్వాన్ని కొనసాగించేందుకు దీక్షబూనుదాం.

# కొండనాల్క పెరిగింది

మేం ఉదయాన్నే కాఫీ తాగుతాం
ప్రపంచ బ్యాంకు అప్పు పుచ్చుకున్నంత
ఆనందంగా
మేం ప్రభాతనడక కూడ చేస్తాం
రింగ్ రోడ్డు చుట్టూ చెమట పట్టేంత
వరకూ
స్నానం గురించిన చింత చీమంతైనా
లేదు
ఇన్ని ప్రాజెక్టుల శంకుస్థాపనల సాక్షిగా..
విపక్షాలది వొట్టి లొల్లి కేళే గాని
సానుకూల దృక్పథం కోల్పోయిన
ప్రగతివాదులు వీళ్ళు
కాంట్రాక్టలన్నాక కొన్ని
మర్యాదలుంటాయి
ఇంటల్లుడి గౌరవానికి లోటు రాకూడదు
వేనమామ హక్కులకి భంగం
వాటిల్లరాదు
కన్నాం కాబట్టి పిల్లల్ని గూర్చి
ఆలోచించాల్సిందే
కాదన్నదెవరు..?
ప్రజాస్వామ్యం అంటే పంచుకోవడమే
కదా-
భూములైనా కాంట్రాక్టులయినా
కొల్లగొట్టే చౌరస్తాలయినా
ఎంతకీ ఎర్రగడ్డల రాజకీయాలేనా-
చర్చించడానికి సమస్యలు చాల వున్నాయి
గోదావరి కొత్తపాయ పారుతుంది
ఆలస్యమైన ప్రాజెక్ట్ కుండకు చిల్లిపడింది
సామూహిక శత్రువు కొండనాల్క పెరిగింది
తోకపట్టి వెనక్కి లాగితే ఏం
ప్రయోజనం..?
ఆర్థికమండళ్ళు వెల్లివిరిస్తేనే కదా
స్విస్ బ్యాంకులో శ్రీమహాలక్ష్మి విప్లవ
తాండవం..!

**- డాక్టర్ పెరుగు రామకష్ణ**

# మోకరిల్లిన క్షణాలు

మనం ఫ్రాంజ్ కాఫ్కా యొక్క దుఃఖం
నీషే తత్వం
దోస్తోవ్ స్కీ అన్వేషణ
ఎమిల్ సియోరాన్ అమరత్వం
ఆల్బర్ట్ కామూ యొక్క మానవత
మరియు కార్ల్ మార్క్స్ యొక్క కల

ఇంకా అజ్ఞాత కవి రాసిన విషాద రాతలం
మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న
సంగీతకారుడి విషాదపు గీతాలం
వణుకుతున్న చేతితో వాన్ గోగ్ గీసిన
గీతలం మనందరం
గాంధీ చెప్పినట్టు చెంపదెబ్బలు
తింటున్నవాళ్ళం
సందుల్లో విషాదపు గోడలం
భయంతోనూ, ఒత్తిడితోను ఉన్న ప్రతి
ఒక్కరు
సరదాగా గడిపినవాళ్ళ ఉపన్యాసాలలో
చివరి వరుసలో కూర్చొని
మన ఉనికిని గుర్తించేవాళ్ళం
మనం రాత్రికి స్నేహితులం
బాధలు, నిజాలు ఎవరికీ
తెలియనివ్వనివాళ్ళం
సినిమాలో విషాదకరమైన సన్నివేశం చూసి
ఏడ్చేవాళ్ళం

ఒంట్లో నెత్తురు తక్కువైనవాళ్ళం
మనకేం కావాలో కూడా తెలియని ప్రాచీన
మెదడులం
ఇంకా స్థిరపడలేకపోతున్నాం!
మనం ఐక్యత గురించి తెలిసిన
అంబేద్కర్ రచనల్లో మాత్రమే కలుసుకునే
ఒంటరివాళ్ళం!

**- శాంతయోగి యోగానంద**

## సూరే వెంకట రామాంజనేయులు (రాము) జ్ఞాపకార్ధం 150 లీటర్ల మజ్జిగ మరియు పులిహోర పంపిణీ



కారంపూడి...మే19..ప్రజాపాలన... ప్రతినిధి..పట్టణము లో నీ గాంధీ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద సూరే వెంకట రామాంజనేయులు (రాము) జ్ఞాపకార్ధం సూరే జ్యోతి కుమారుడు సూరే ఈశ్వర్ కుమార్ మౌనిక సహకారంతో 150 లీటర్ల మజ్జిగ మరియు 400 మందికి పులిహోర పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా వాసవి సేవా కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి. రామారావు గ్రామ ఉపసర్పంచ్ సురే. అంకారావు, మద్దు హనుమంతరావు, సూరే హనుమంతరావు గుప్తా,సురె అరుణ కుమార్, పొట్టు మూర్తి నాగబాబు, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, ఎస్ పి ఆర్ కృష్ణ, వెచ్చ రాము, సురె వెంకట నాగ సుబ్రహ్మణ్యం, చందోలు భాస్కర్, చందోలు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**సింహాద్రి స్పెషల్ ప్రీమియర్ షో తో దద్దరిల్లిన జెవిఆర్ థియేటర్స్**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట మే 20: స్థానిక జేవిఆర్ థియేటర్ స్ వద్ద కాకినాడ రోడ్లో గలఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రముఖ సినీనటులు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు అభిమానుల కోలాహలం తీన్మార్ డాన్స్ లు భారీ మందు గుండు మధ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం 8 గంటలకు జేవిఆర్ థియేటర్స్ లో సింహాద్రి స్పెషల్ ప్రీమియర్ షో ప్రదర్శించారు. ఈ షో అధ్యంతం అభిమానుల కేరింతలు, డాన్సులు, పూల వర్షం కురిపిస్తూ సాగింది. అనంతరం థియేటర్ ఆవరణలో సీనియర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పిలా మణికంఠ, నగరం కిషోర్, మహిపాల సుధా, తదితరులు కేక్ కట్ చేసి అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడిగా ఒక సినీ హీరోగా తెలుగు ప్రజలను అలరిస్తున్న మా అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లో కూడా వచ్చి పాత సీనియర్ ఎన్టీఆర్ పేరు నిలబెట్టాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో షీలా మణికంఠ, నగరం కిషోర్, మహిపాల సుధా, ఈగల సాయి, పాలిక రామకృష్ణ, కే.శ్రీనివాస్, చందక ప్రసాద్ అధిక సంఖ్యలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు బొండా రామారావు జ్ఞాపకార్ధం మజ్జిగ పంపిణీ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా జగ్గంపేట మే 20: స్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ ఎదురుగా జగ్గంపేట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి దాతల సహకారంతో ప్రతిరోజు చల్లని మజ్జిగ, చల్లని మంచినీరు పంపిణీ చేయడం జరుగుతుంది. అందులో భాగంగా జగ్గంపేట మాజీఎంపీటీసీ సభ్యురాలు బొండా సాయి లక్ష్మీ సత్యవతి భర్త కీర్తిశేషులు బోండా రామారావు జ్ఞాపకార్ధం వారి కుమారులు శరవణమొబైల్స్ అధినేతలు బోండా శ్రీను, బోండా రాజేష్ 58వ రోజు మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట వాసవి క్లబ్ అధ్యక్షులు బొండాడ రాజేష్, జగ్గంపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు బోండా వీరసత్య, బోండా రాజేష్, మానేపల్లి రామానుజ, కొత్త నాగ పండు తదితరులు పాల్గొన్నారు.

## ఊనగట్ల శ్రీ గోగులమ్మ అమ్మవారిని దర్శించుకున్న హెూం మంత్రి



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా చాగల్లు మండలం ఊనగట్లలో కొలువైన గ్రామ దేవత శ్రీ గోగులమ్మ తల్లిని రాష్ట్ర హెూం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత శనివారం దర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్ మట్టా వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో హెూంమంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గోగులమ్మ తల్లికి హెూంమంత్రి ప్రత్యేక పూజలు చేసి, దర్శనం చేసుకున్నారు. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరి పై ఉండాలని మంత్రి ఆకాక్షించారు. గ్రామ పెద్దలు నాయకులు హెూం మంత్రిని శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఊనగట్ల గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు వ్యాఖ్యలపై నిరసన




గుంటూరు మే 20 ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం లోని స్థానిక లాడ్జి సెంటరు నందు గల డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ గారి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేనటువంటి పేద వారికి, దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇళ్ళు నిర్మించే కార్యక్రమంలో భాగంగా.... అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించడంపై, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా..."మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూ" టీడీపీ నేత చంద్రబాబు నాయుడు అహంకారపూరిత వ్యాఖ్యలు చేసినందుకు బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల ప్రజలతో మన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ రావు (గిరి) గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాశనసభ సభ్యులు మద్దాళి గిరిధర్ రావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దాళి గిరిధర్ రావు గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజలకు అన్యాయం చేసి ద్రోహిగా నిలిచారని. చంద్రబాబుకు రాజధాని పేరుతో అమరావతి పిచ్చి పట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు గడిచినా ప్రజలను మభ్య పెట్టాలని నిచాతి నీచమైన వ్యాక్యలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం చాలా భాధకరమని అన్నారు. 40ఏళ్ళు చరిత్ర గల బాబుకు ప్రజల బాగోగులను కాని వారి అభివృద్ధి గురించి ఎం మాత్రం దిగులు లేదని... ఒక ప్రక్క అభివృద్ధి సంక్షేమం ను రెద్ను కళలుగా భావించి నిరంతరం ప్రజలకొరకు కష్ట పడుత్ను జగన్ మోహన్ రెడ్డి గారిని చూసి ఓర్వ లేక చాదస్తం తో అసంభ్య కరమైన అహంకార మైన వ్యాక్యాలు చేస్తున్నాడని.... బడుగు బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యమంతి జగన్ మోహన్ రెడ్డి గారు తోడుగా ఉన్నారని .... వారిని చిన్న చూపి చుస్తే సహించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా నిన్న ముఖ్యమంత్రి గారు ప్రజల కొరకు కేటాయించిన భూమిని ఒక స్మశాన వాటిక తో పోల్చి..... మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూ" టీడీపీ నేత చంద్రబాబు నాయుడు అహంకార పూరిత వ్యాక్యాలు చేసారని సాదారణ మైన ప్రజలకు కనీసం 2గజాల స్థలం కూడా ఇవ్వని నువ్వు .... వారికి కేటాయించిన సెంటు భూమి గురించి వ్యాక్యాలు చేయడం సరికాదు అని... పద్దతి మార్చుకోక పోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ వనమా బాల వజ్రబాబు గారు, రాష్ట్ర విద్యార్ధి విభాగం అధ్యక్షులు పానుగంటి చైతన్య గారు, డిప్యూటి మేయర్ షేక్ షాజిలా గారు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు గానిక ఝాన్సి గారు, రామారాజు గారు, ఈపూరి వనజాక్షి గారు, మెరుగ విజయ లక్ష్మి, రవీంద్ర నాథ్ గారు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో ఉన్న డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు, డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటి %ు% అనుబంధ కమిటీల ముఖ్యనాయకులు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు %ు% డైరెక్టర్ లు డివిజన్ పరిధిలో ఉన్న ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేదవాడు సంతోషంగా ఉండాలన్నదే జగనన్న లక్ష్యం

**రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**

**91వ వార్డు సచివాలయ పరిధిలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం**



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనే కృతనిశ్చయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 24 వ డివిజన్ 91 వ వార్డు సచివాలయ పరిధిలో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కుక్కల అనితతో కలిసి ఆయన పాల్గొన్నారు. అధికారులు, నాయకులతో కలిసి బారిష్టర్ వారి వీధి, బోయపాటి వారి వీధి, బంకపాటి వారి వీధి, శ్రీనివాసరావు వీధులలో విస్తృతంగా పర్యటించారు. 171 గడపలను సందర్శించి ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని మల్లాది విష్ణు అన్నారు. దారిద్ర్య నిర్మూలనకు నవరత్నాల పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రతిఒక్కరూ హర్షిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వంతో పోలిస్తే.. ఈ ప్రభుత్వంలో తమకు 100 శాతం మేలు చేకూరిందని ప్రజలు చెప్పడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్న నేపథ్యంలో ప్రతిఒక్కరికీ ఆరోగ్యశ్రీ కార్డు ఉండేలా హెల్త్ సెక్రటరీ చొరవ చూపాలని ఆదేశించారు. అలాగే శ్రీనివాసరావు వీధిలో నూతన రహదారి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగానికి సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**చంద్రబాబుది పక్కచూపు**

పేదలు, మధ్యతరగతి వర్గాలు, ఉద్యోగస్తుల ఫ్రెండ్లీ ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని మల్లాది విష్ణు అన్నారు. హౌస్ ఫర్ ఆల్ నినాదంతో రాష్ట్రంలో 31 లక్షల మంది పేదలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి స్థలాలు పంపిణీ చేస్తే దాని గూర్చి కూడా టీడీపీ విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. పేదలకు ఇచ్చే ఇల్లు సమాధికి కూడా సరిపోదని చంద్రబాబు దిగజారి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ, 14 ఏళ్లు ముఖ్యమంత్రి అని చెప్పుకునే చంద్రబాబు పేద వర్గాలకు ఒక్క గజమైనా జాగా ఇచ్చారా..? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో ఒక్క సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి సీఆర్డీఏ పరిధిలో 5,642 మందికి ముఖ్యమంత్రి చేతులమీదుగా ఇళ్ల పట్టాలు అందజేయనున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. మరో 1,569 మందికి సర్వే అనంతరం పట్టాలు అందజేస్తామని తెలియజేశారు. అలాగే నున్న లేఅవుట్లో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతుండగా.. మరో 2, 3 నెలల్లో గృహ ప్రవేశాలు ఉంటాయని వెల్లడించారు. సీఎం జగన్ ముందుచూపుతోనే ఇదంతా సాధ్యపడిందని మల్లాది విష్ణు అన్నారు. కానీ ప్రతిపక్ష నేతది పక్కచూపని ఎద్దేవా చేశారు. సింగపూర్, మలేషియా గురించి తప్ప ఏనాడూ ఆంధ్ర రాష్ట్రం గూర్చి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు గత అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు 23 సీట్లకి పరిమితం చేశారని.. ఈసారి టీడీపీకి శాశ్వతంగా సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఈ(ఇంజనీరింగ్) గురునాథం, డీఈ(యూజీడీ %ు% వాటర్ సప్లై) రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సీడీఓ జగదీశ్వరి, నాయకులు కుక్కల రమేష్, కొమ్ము చంటి, బెల్లపు సత్యనారాయణ, ఒబ్బిరెడ్డి రామిరెడ్డి, మనోహర్, బెల్లపు వెంకట్రావు, చింతకాయల రామచంద్రారావు, మోహన్ రావు, భాను, నాయుడు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సెంటు స్థలాలలో ఎంతమందికి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారో లెక్కలు తేల్చండి: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మే 20 ప్రజా పాలన ప్రతినిధి నియోజక వర్గంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో వైసిపి ఎ మ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు సెంటు పట్టా భూమి లో ఎంతమందికి ఇళ్ళ నిర్మాణాలు చేపట్టారో బహిరం గ చర్చకు రావాలని ఆమె కార్యాలయంలో సవాల్ వి సిరారు. మీకు చేతనైతే తక్షణమే మా హ యాంలో నిర్మించిన జి ప్లస్ త్రీ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయండని చూచించారు. గతంలో ఎస్సీలకు 50 వేల రూపాయలు అదనంగా ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేసి ఇచ్చేవాళ్లమన్నారుతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు నా రా చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచి తవ్యాఖ్యలనుఖండించారుచంద్రబాబునివిమర్శించేస్థాయి కానీ అర్హత కానీ ఆయనకు లేదన్నారు. గత తె లుగుదేశం ప్రభుత్వ హయాంలో సామాన్యుడు సైతం కార్పొరేట్ స్థాయిలో నివసించాలని అత్యున్నత ప్ర మాణాలతో జి ప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణం చేపట్టిన ఘనత నారా చంద్రబాబునాయుడుదన్నారువై చీ పో పార్టీ అ ధికారంలోకి రాగానే కేవలం కక్షపూరితంగా ఆ ఇళ్ల ను లబ్ధిదారులకు అందజేయకుండా శిథిలావస్థకు చేర్చి ఈనాడు ఆ ప్రాంతంలో పాములు,కీటకాలు నివసి స్తున్నాయని ఎద్దేవా చేశారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన డిఎస్పీ జనార్ధన్ నాయుడు సీఐ సతీష్



నందిగామమే 20 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో డి.ఎస్.పి సీఐ సతీష్ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారుఈ చలివేంద్రాన్ని శాసనస భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రా రంభించారు .అనంతరం బాటసారులకు మజ్జిగ పం పిణీ చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బం ది, మార్కెట్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఎస్ఐ పం డుదొర తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని భారీ క్రికెట్ టోర్నమెంట్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 20 ( ప్రజా పాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ యూత్ ఆధ్వర్యంలో అన్న నందమూరి తారకరామారావు గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా బారి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభిమానుల కోరిక మేరకు డా. చదలవాడ బ్యాట్ పట్టుకొని క్రికెట్ ఆడారు. క్రికెట్ టోర్నమెంట్ ను ఉద్దేశించి డా. చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.....నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన గోగులపాడు తెలుగుదేశం పార్టీ యువకులకు డా. చదలవాడ అరవింద బాబు అభినందనలు తెలిపారు. ఎటువంటి భేషజాలకు పోకుండా ఆటగాళ్లందరూ స్వేచ్ఛాయుత,సుహృద్భావ వాతావరణంలో ఆటను ఆడి న్యాయ నిర్ణయతల తీర్పు ప్రకారం నడుచుకోవాలని సూచించారు. క్రీడలను ప్రోత్సహించడానికి,క్రీడాకారులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రికెట్ టోర్నమెంటులో మంచి ప్రతిభను కనబరిచిన ఆటగాళ్లకు మంచి బహుమతులు ఉంటాయని తెలిపారు. న్యాయ నిర్ణయతలు,ఆటగాళ్లు అందరూ ధర్మం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీడీపీ నాయకులు ముంద్రు శివకోటి,సురబత్తుల నారయ్య,వేలమ సుబ్బయ్య,పొందురి అంకమ్మ చౌదరి,పొందురీ శ్రీనివాస్ రావు,అల్లూరి కోటి,ముంద్రు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి నెట్టెం రఘురాం జన్మదిన వేడుకలు





జగ్గయ్యపేట మే 20 ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మం త్రివర్యులు విజయవాడ టిడిపి పార్లమెంటరీ అధ్య క్షులు రఘురాం జన్మదిన వేడుకలు ఆయన స్వగృ హంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భం గా స్వగృహం నందు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలతో సత్కరించారుఈ కార్య క్రమంలో పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ వారి దే వస్థానం మాజీ చైర్మన్ నూతలపాటి కేశవరావు,మాజీ ఎంపీటీసీ చెరుకుమల్లి రామ కోటేశ్వరరావు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ,రావూరి నాగేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు

## గ్రామాలను అభివృద్ధి చేయుటలో ప్రభుత్వం విఫలం: మాజీ ఎంపీ రమేష్ రాథోడ్



జన్నారం, మే 20, ప్రజాపాలన: గ్రామాలను అభివృద్ధి చేయడం లో కేసిఆర్ ప్రభుత్వం విఫలం అయ్యిందని మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ అన్నారు. శనివారం మండలంలోని కలమడుగు గ్రామంలో ప్రజాగోష భరోసా కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ దోపిడిని అరికట్టడమే తమ లక్ష్యమని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పల్లెలపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడంతో గ్రామాలు అభివృద్ధి చెందడం లేదన్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, మండల బిజెపి నాయకులు మధుసూదన్ రావు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన సర్పంచ్ భాగ్యలక్ష్మి



జన్నారం, మే 20, ప్రజాపాలన: మండలంలోని మురిమడుగు గ్రామంలో వరి ధాన్యం, కొనుగోలు కేంద్రాలను, ఆ గ్రామ సర్పంచ్ ఇందునపల్లి భాగ్యలక్ష్మి శనివారం ప్రారంభించారు. మురిమడుగు గ్రామపంచాయతీ పరిధి ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు తమ ధాన్యాన్ని వర్షానికి తడిసి పోకుండా ఉండకుండా కవర్లు ముందస్తుగా ఉంచుకోవాలని తగు జాగ్రత్తలు పాటిచలన్నారు. రైతుల వరి దాన్యం నష్టపోకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. అదేవిధంగా ప్రభుత్వం నష్టపోయిన రైతులకు అన్ని విధాల సహకారం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి, పిఎసిఎస్ సిబ్బంది మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వరి ధాన్యం అమాలి కార్మికులు రైతులు, తదితరులు ఉన్నారు.

## పర్మిషన్ లేని పాఠశాలలో విద్యార్థులను అడ్మిషన్ చేయవద్దు

**పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్**




చేవెళ్ల మే 20, (ప్రజాపాలన):చేవెళ్ల మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ని ఈరోజు పిడిఎస్ యు నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేదు అయినప్పటికీ పాఠశాల యాజమాన్యం తన ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీలతో అడ్మిషన్లు ప్రారంభించింది. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు మరియు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు ప్రారంభించి విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తున్నప్పటికీ ఏ ఒక్క విద్యాధికారి కూడా స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఏకంగా శ్రీ చైతన్య యజమాన్యం పెద్ద, పెద్ద బ్యానర్లు కట్టి జిల్లాలో ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభించినప్పటికీ కూడా జిల్లా విద్యాధికారులు ఏం మాత్రం స్పందించకపోవడం దేనికి సాంకేతమని అన్నారు. కార్పొరేటు, ప్రైవేటు స్కూల్స్ యజమాన్యాలతో విద్యాధికారులు కుమ్మక్కయ్యారని అందుకే ఏ మాత్రం పట్టించుకోవడంలేదని పేర్కొనడం జరిగింది. జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి అనుమతులు లేని స్కూల్స్ మరియు నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న యజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా విజ్ఞప్తి చేస్తూ అనుమతులు లేని పాఠశాలలో కానీ కళాశాలలో గాని విద్యార్థులను అడ్మిషన్ చేయకండి అని వారు అన్నారు. ఉన్నత అధికారులు వీటి పైన ఎలాంటి చర్యలు తీసుకో లేకపోతే జిల్లావ్యాప్తంగా లిప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రైవేటు మరియు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు కొజ్జంకి జైపాల్ ఉన్నారు.

# దొరల దోపిడీ నుండి రాష్ట్రాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం

**మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్**



మధిర మే 20 ప్రజాపాలన ప్రతినిధి: త్వరలో దోపిడి నుండి రాష్ట్రాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్‌లి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత గౌరవనీయులైన లిమల్లు భట్టి విక్రమార్కఆదేశాలతో మధిర మండలం ఆత్కూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోల్లెపోగు సత్యానందం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జరిగే అభివృద్ధి పథకాలపై వివరించారు. ఇంటి ఇంటికి తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ప్రతినెల రూ. 4 వేలు చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తుందన్నారు. యువత భవిత, అమరుల ఆశయ సాధనే కాంగ్రెస్ విధానం. తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగులకు అండగా ఉండేందుకు యూత్ డిక్లరేషన్ రూపొందించామని తెలిపారు. సీఎం కేసీఆర్ దిగిపోయే రోజు వచ్చిందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసు మద్దతు పలకాలని కోరారు.కాంగ్రెస్ అధికారంలో ఉండగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజల మద్దతుతో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లిదారా బాలరాజులి ,లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చిరామయ్యలి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్‌లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ ఫయాజ్‌లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావులి పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు లిషేక్ బాజీలి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్రా ఉద్దండయ్యలి కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాస్ ఖమ్మం పార్టీ రవికుమార్. కంచి పోగు లాజరు. ఖమ్మం పాటి నాగయ్య. ఖమ్మంపాటి వీరయ్య. కంటిపూడి పుల్లయ్య.ఖమ్మం పార్టీ ఎస్ పాదం .పలెమల శ్రీను. బెజ్జం జయప్రకాష్. ఎస్కే కాసిం. బొల్లె పోగు మాణిక్యరావు. బొల్లెపోగు లింగయ్య. కిషోర్ లిపగిడిపల్లి డేవిడ్, పుట్టా పుల్లారావు, జమీల్ పాషా, , మైలవరపు చక్రిలిలక్ష్మణరావు తదితరులు పాల్గొని ఇంటింటికీ ప్రచారం చేసినారు.

## ఎండ తీవ్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు

**ఆళ్ళపాడు గ్రామంలో జన ఆరోగ్య సమితి కమిటీ ఏర్పాటు**



బోనకల్, మే 20 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు అధ్యక్షతన జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎండలు తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ మర్రి తిరుపతిరావు అన్నారు. జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం ఆరోగ్య బాధ్యతలు గ్రామపంచాయతీలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్నటువంటి వారికి సహాయ సహకారాలు అందించే విధంగా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకునే విధంగా జన ఆరోగ్య సమితి కమిటీ పనిచేయాలని, కమిటీ గ్రామ నలుమూలలో ఉన్నటువంటి ఏ విధమైన రోగనిరోధక శక్తి లోపించిన వారికి వారికి అవసరమైన వ్యాధి నిరోధకమైన మందులతో కూడిన జాగ్రత్తలు తీసుకొని తగు సలహాలు సూచనలు ఇవ్వాలని సమావేశం నిర్ణయాధికారం చేసే విధంగా కమిటీ ఉండాలని గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు కోరారు. రాష్ట్రంలో ఎండలు తీవ్రత 42 డిగ్రీల సెంటిగ్రేడ్ నమోదవుతా ఉంది మరి కొన్ని రోజులు వరకు ఇదే పరిస్థితి కోనసాగుతు అత్యధిక ఉష్ణోగ్రత లు నమేదు అయ్యే అవకాశం ఉంది ని కావునా గ్రామ ప్రజలందరు ఆవససరమేయితేనే తప్ప బయటకు రావద్దని వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియ చేస్తున్నాము చిన్న పిల్లలు వయస్సు మళ్లిన పెద్దలు పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎండ లేని సమయంలో మాత్రమే బయటకు రావాలని అవసరం లేని టైంలో ఎండకు బయటికి రావద్దని గ్రామ ప్రజలకు సూచించారు వడదెబ్బలకు గురైనటువంటి వారికి ఓఆర్ఎస్ తో పాటు ఇతర మందలను గ్రామంలో ఉన్న హెల్త్ సెంటర్లో ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి పరశురాం, ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు కళావతి ,రత్నకుమారి ,అంగనవాడి టీచర్లు పద్మ, హుస్సేన్ బి, గౌరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ సైదావి గర్భిణీలు బాలింతలు వివిధ వ్యాధులతో కూడినటువంటి వారు ఈ కార్యక్రమంలో పాల్గొని జన ఆరోగ్య సమితి కమిటీని 8మంది తొ కమిటీ ఏర్పాటు చేశారు.

## అవకాశం ఉన్న ప్రతి జీవనోపాధి రీతులను లబ్ధిదారులకు అందేలా కృషి

**.. నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి**



మంచిర్యాల బ్యూరో, నిర్మల్, మే 19, ప్రజాపాలన: అవకాశం ఉన్న ప్రతి జీవనోపాధి రీతులను జిల్లాలో లబ్ధిదారులకు అందేలా ప్రతి శాఖ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పాలనాధికారి సమావేశం మందిరంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి స్త్రీ నిధి ఎం.డి. విద్యాసాగర్ రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో స్త్రీ నిధి డి జి ఎం వేణుగోపాల్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి లతో కలిసి స్త్రీ నిధి రుణ విధానాలపై సమీక్షించారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరటి కోళ్లు చేపల పెంపకం వ్యూహాత్మకంగా చేపట్టాలని కలెక్టర్ కోరారు. అలాగే సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు తృణ ధాన్యాల పెంపకం చేపట్టాలని సూచించారు. జిల్లాలో శ్రీనిధి రుణాల పంపిణీ సంతృప్తికరంగా ఉందని శ్రీనిధి ఎండి పేర్కొన్నారు . సౌరశక్తి గొర్రెల పెంపకం లాంటివి విరివిగా చేపట్టాలన్నారు జిల్లా కలెక్టర్ ఆశయాల మేరకు పాడి పెంపకం పట్ల ఏ పి ఎం లు కృషి చేయాలన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో లవణ మిశ్రమ కేంద్రం పాల ప్యాకింగ్ కేంద్రం దూడల పెంపకం చేపడుతున్నట్టు కలెక్టర్ వివరించారు. జిల్లాలో కేటాయించిన ప్రత్యేక పథకాలలో 500 పాడి పరిశ్రమ యూనిట్లు , 30 గొర్రెల యూనిట్లు,600 పెరటి పౌల్ట్రీ యూనిట్లు, విద్యుత్ ఆటో లు 30యూనిట్లు, కూరగాయల సాగు 20 యూనిట్లు, ఎలక్ట్రిక్ టూ వీలర్ లు 45 యూనిట్లు, జనరిక్ మెడికల్ స్టోర్ లు 3 యూనిట్లు,హౌసింగ్ రిపేర్ లు 30 యూనిట్లు, సోలార్ పవర్ యూనిట్లు 2ఎడబ్ల్యూ/3కెడబ్ల్యూ 350 యూనిట్లు లక్ష్యం గా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ ఐడియం, పరిశ్రమల శాఖ జియం, విజయ డైరీ డీడీ, డిఆర్డీఒ ఆర్ యం సరిత, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ఎపీఎం లు, స్త్రీ నిధి జోనల్ మ్యానేజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు రెండో వర్ధంతి సభ

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి**



మధిర,మే 20 ప్రజా పాలన ప్రతినిధి : సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు రెండవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ,కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు రైతు కుటుంబంలో మల్లవరం గ్రామంలో జన్మించి పేదల పక్షాన పోరాడుతూ తన చివరి శ్వాస వరకు పార్టీ విస్తరణ కోసం కృషి చేశారన్నారు.ఆదివారం మండల పరిధి మల్లవరం గ్రామంలో మండదడపు నాగేశ్వరరావు స్మారక స్థూపం వద్ద రెండో వర్ధంతి సభ సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించబడునని ఆమె తెలిపారు.ఈ వర్ధంతి సభకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,తదితర ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు.ఈ వర్ధంతి సభకు పెద్ద ఎత్తున సిపిఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు సానుభూతిపరులు సకాలంలో హాజరై సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## కలెక్టర్ ఆదేశాలమేరకు “స్పెషల్ శానిటేషన్ డ్రైవ్” ఆర్ ఆర్ ఆర్ సెంటర్ లు ప్రారంభం

**రెండో రోజు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్**




మధిర మే 20 ప్రజా పాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీలో శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లి లో భాగముగా 17 మరియు 20 వార్డు లలో పారిశుధ్య సిబ్బంది తో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ప్రతి వార్డులలో శానిటేషన్ సెంటర్ల గురించి ప్రజల అవగాహన కల్పించాలని మెప్మా సిబ్బంది కి చైర్ పర్సన్ గారు తెలిపినారు. ఈ ఆర్ ఆర్ ఆర్ సెంటర్ ల నందు నిరుపయోగంగా ఉన్న దుస్తులు, పాత దుప్పట్లు, పాత పుస్తకాలు లాంటి పొడి వస్తువులు సేకరించి రీసైక్లింగ్ సెంటర్ లకీ పంపించబడును. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ , వార్డు ఆఫీసర్ లు, వార్డు ఇంచార్జ్ లు, శానిటేషన్ జవాను లు, శానిటేషన్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు చెత్తను ఇష్టానుసారంగా బయట వేయరాదు

**మున్సిపల్ చైర్ పర్సన్ మొందితొక లత**




మధిర మే 20 ప్రజాపాలన ప్రతినిధి: మధిర పట్టణంలో వెంకటేశ్వర స్వామి గుడి వద్ద వర్తక సంఘంకు పోయే దారిలో అక్కడ ప్రజలు చెత్తను దారిలో వేయగా అటుగా వెళ్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మొండితొక లత చెత్తను చూసి అప్పటికప్పుడు శానిటేషన్ సిబ్బంది నీ పిలిపించి చెత్తను ఎత్తించడం జరిగింది. ఈ సందర్భముగా మున్సిపల్ చైర్ పర్సన్ ప్రజలు ఎక్కడ బడితే అక్కడ ఇలా చెత్తను ఇష్టానుసారంగా బయట వేయరాదు అని మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించగలరనీ కోరారు.

## భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మధిర మే 20 ప్రజా పాలన ప్రతినిధి: పలు వైద్యశాలలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్కకి సిఫార్సు చేసుకోగా శనివారం భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరు చెక్కులను మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసురం శెట్టి కిషోర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. లబ్ధిదారులు కె మార్తమ్మ – ఇల్లూరులి21,000 రూపాయలు వీరికి చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదార బాలరాజులి మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్‌లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి పట్టణ కాంగ్రెస్ నాయకులు లిమైలవరపు చక్రిలి లికోట రమేష్‌లి మొదలు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి

## 10 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు

## రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి






వికారాబాద్ బ్యూరో 20 మే ప్రజాపాలన : వికారాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేస్తూ సుమారు 10 కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తో కలిసి మర్పల్లి మండల కేంద్రంలో గ్రంథాలయం నూతన భవనం, కల్కోడ లో విద్యుత్ సబ్ స్టేషన్, నూతన మండల పరిషత్ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుందని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రం వస్తే చీకటి అవుతుందనే మాటల నుండి నేడు వెలుగులు చిమ్ముతూ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. వికారాబాద్ జిల్లా అంటే ముఖ్యమంత్రికి ప్రత్యేక అభిమానమని...ప్రతి మీటింగ్ లో ప్రస్తావన తీసుకువస్తారన్నారు. తాండూరు కంది పప్పుకు పేటెంట్ తో పాటు దాని ప్రాముఖ్యత గురుంచి అనేక సమావేశాల్లో ప్రస్తావిస్తారు. మండల తహశీల్దార్ కార్యాలయం, బస్ స్టాండ్ నిర్మాణానికి కృషి చేస్తాం. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం సాధించటానికి ఎంత తపన పడ్డారో, నేడు అభివృద్ధి కోసం కూడా అంతకన్నా ఎక్కువే శ్రమిస్తున్నారు. తెలంగాణ పథకాలు దేశంలో మరెక్కడా లేవు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, పెన్షన్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలోనే అమలులో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేనట్లు ప్రభుత్వ పథకం అందని ఇళ్ళు లేదు. రాష్ట్రంలో 1100 గురుకుల పాఠశాలలు స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం. మర్పల్లి వడగండ్ల వాన గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ అర్ధరాత్రి వరకు వాకబు చేశారు. ఢిల్లీలో ఉన్న తనను రైతుల బాధ తెలుసుకోవటానికి ఉదయమే వ్యవసాయ శాఖ మంత్రితో కలిసి మర్పల్లి వెళ్లాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక రైతు కాబట్టి వారి గురించి తపన పడుతున్నారు. రైతు యాచించే వారుగా కాకుండా శాసించే వారిగా ఉండాలని రైతు బంధు, ఇతర నష్టపరిహారం నేరుగా వారి అకౌంట్లలో వేస్తున్నారు. నూతన సెక్రటేరియట్ లో మొదటి మీటింగ్ పాలమూరు రంగారెడ్డి పైనే నిర్వహించి ఈ ప్రాజెక్ట్ ప్రాధాన్యత ను చాటారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే కాళేశ్వరం సాధ్యమైంది. మూడేళ్ళలో నిర్మించి రికార్డ్ సృష్టించారు. మనుగడ లేక నిరాదరణకు గురవుతున్న కుల వృత్తుల వారి గురించి ఆలోచించి, వెనుక బడ్డ కులాలు వారికి అండగా ఉండటానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. జూన్ 2 వ తేదీ నుండి 23వ తేదీ వరకు...21 రోజుల పాటు ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. పల్లె పల్లెలో పండుగలా ఏర్పాట్లు గ్రామ గ్రామాన సభలు... పల్లె ప్రగతి నివేదికలు. ప్రగతి ఫలాలు ప్రజలకు తెలిసేలా... ర్యాలీలు, మానవహారాలు,ఒక్కో పథకం గురించి ఒక రోజు గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలి. మంత్రి కేటీఆర్ చొరవతో రాష్టానికి పెట్టుబడుల వెల్లువ....మోమిన్ పేట్ మండలం లో ఒక కంపెనీ తీసుకువస్తున్నారు. ఎమ్మెల్యే ఆనంద్ నిర్వహిస్తున్న మీతో నేను అనే కార్యక్రమంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,నిధులపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమాలలో కలెక్టర్ నారాయణరెడ్డి,బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్,జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్,ఎంపీపీ లలిత రమేష్, జడ్పీటీసీ మధుకర్, మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా రైతు బంధు అధ్యక్షులు రాంరెడ్డి,సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా,అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ రహిత జీవనశైలి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్



మేడిపల్లి, మే20 (ప్రజాపాలన ప్రతినిధి) : హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో పర్యావరణ రహిత జీవనశైలి పై అవగాహన కార్యక్రమాన్ని రామంతాపూర్ డివిజన్ వార్డ్ ఆఫీసు దగ్గర సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రియూస్, రీసైక్లింగ్,) కార్యక్రమంలో భాగంగా మన ఇంట్లో వేస్ట్ గా ఏ వస్తువులైన పాడైపోయినవి, పాత బుక్కులు, పాత చెప్పులు, పాత బట్టలు, రిమూవ్ ఫ్లవర్స్, వేస్ట్ ప్లాస్టిక్, పరిసర ప్రాంతాల్లో వేయకుండా ఈ సెంటర్కు తీసుకువచ్చి వేయచ్చని దీని ద్వారా పర్యావరణ రహిత జీవన శైలిగా మార్చుకోవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఈ స్పందన, మున్సిపల్ అధికారులు, మరియు నాయకులు పర్రి శ్రీనివాస్, పడిగం నాగేష్, తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి కన్వీనర్ మేకల..



ఎర్రుపాలెం మే20 శనివారం (ప్రజా పాలన ప్రతినిధి):మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ నివాసి మేకల రమేష్ ను. జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండలం కన్వీనవారిగా బాధ్యతలు చేపట్టినారు. జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన. కేశవులు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి నియామక పత్రం జారీ చేశారు. సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ అవినీతి పరులను భరతం పట్టే విధంగా, సమాచారం హక్కు చట్టం గురించి పౌరులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని, అదే మాదిరిగా నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత నాకు కట్టబెట్టినందుకు ధన్యవాదములు తెలుపుకుంటూ. అవినీతి సమాజం నిర్మాణంలో ముందు ఉంటానని నా కర్తవ్యాన్ని నిర్వహిస్తారని ఈ సంస్థకు ఎలాంటి అవరోధాలు, ఆటంకాలు ,అవమానకరమైన రీతిగా, నడుచుకోనని సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని, మీ అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటానని పత్రిక ముఖంగా హామీ ఇస్తున్నాను. నాపై నమ్మకంతో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల కన్వీనర్ గా నన్ను నియమించినందుకు జాతీయ చైర్మన్ శ్రీ డాక్టర్ బొమ్మెర పోయిన. కేశవులుకు, నా ఎన్నికు సహకరించిన గాదం ఉత్తరయ్య ముదిరాజ్, జాతీయ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణికి. మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాల మహిళా అధ్యక్షులు వెంకటలక్ష్మికి ,హృదయపూర్వక. ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## నేటి నుండి శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

### వికారాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ చిగుల్లపల్లి మంజుల రమేష్



వికారాబాద్ బ్యూరో 20 మే ప్రజా పాలన : తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు మే 21 నుండి 27వ తేదీ వరకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించనున్నామని వికారాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ చిగుల్లపల్లి మంజుల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆర్పీలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. వికారాబాద్ మున్సిపల్ ను 5 జోన్లుగా విభజింపబడినవని స్పష్టం చేశారు. ఒక్కొక్క జోన్ పరిధిలో ఒకరోజు 5 వార్డులలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి వార్డుకు 30 మంది పారిశుద్ధ్య కార్మికులు, ఒక జెసిబి, ఒక ట్రాక్టర్ కేటాయించనున్నామని తెలిపారు. స్థానిక కౌన్సిలర్ సూచనలతో స్పెషల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఆర్పీలు, జవాన్లు శానిటేషన్ పనులను విజయవంతంగా పూర్తి చేయాలి అని చెప్పారు. ముఖ్యంగా శానిటేషన్ పనుల ప్రారంభానికి ముందు ఒక ఫోటో, శానిటేషన్ పనులు పూర్తయిన తర్వాత మరో ఫోటో తీసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు డిఈ తబిత, మేనేజర్ కృపాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మొహీనుద్దీన్, మున్సిపల్ సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన చల్లా నర్సింహారెడ్డి ని మర్యాదపూర్వక కలిసి అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి



ఇబ్రహింపట్నం మే తేది 20 ప్రజాపాలన ప్రతినిధి :లిచల్ల నరసింహారెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లాలో మరింత బలోపేతం కావాలని. పార్టీ మారిన నాయకులు కార్యకర్తలు తిరిగి రావాలని,జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవం కోసం ప్రతి నాయకుడు కృషి చేయాలని చిలుక మధుసూదన్ రెడ్డి తెలియజేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని,ఎప్పుడు ఎన్నికలు వచ్చిన సిద్ధంగా ఉందని,ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని, కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పునరావృతం కాబోతున్నాయని తెలియజేశారు..రంగారెడ్డి జిల్లాలో బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త ముందుండాలని తెలిపారు.

## దళిత బంధు అవినీతిపై విచారణ జరిపించాలి:మాదిగ నవనిర్మాణ సమితి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దళిత బంధు పథకంలో తీవ్రమైన అవినీతి చోటు చేసుకుంటుందని మాదిగ నవనిర్మాణ సమితి ఆవేదన వ్యక్తం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి నగేష్ మాట్లాడారు. దేశంలోనే ఉన్నతమైన పథకం అని చెబుతున్న ఈ పథకంలో వందల కోట్లు దారి మళ్లుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా పథకాన్ని అమలు చేయగా స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ భారీగా చేతివాటం ప్రదర్శించారని ఆరోపించారు. ఏజెన్సీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా లబ్ధిదారుల నుంచి జిఎస్టి, ఎమ్మెల్యే కమిషన్, అధికారుల కమిషన్ అంటూ దోచుకుంటున్నారని ఆరోపించారు. కేవలం తుంగతుర్తి నియోజకవర్గం లోని సుమారు 100 కోట్ల వరకు అవినీతి జరిగినట్లు దీనిపై విచారణ జరిపించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దళితుల పాలిట వరమైన ఈ పథకానికి తూట్లు పొడుస్తున్న ఎమ్మెల్యేలు వారి అనుచరులు,అధికారులపై ఈడి,సిబిఐ వంటి ఉన్నత విచారణ సంస్థల చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధమని నగేష్ స్పష్టం చేశారు. దళిత బంధు ఎంపికలో ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తీసివేయాలంటూ, అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై విచారణ జరిపించాలని ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు యాదన్న,సురేష్, సుగ్రీవ్,కొంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశీతల పరమేశ్వరి సాహిత (నాభిశీల) బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి మర్రి నిత్య నిరంజన్ రెడ్డికి ఆహ్వానం



ఇబ్రహింపట్నం మే తేది 20 ప్రజాపాలన ప్రతినిది: ఇబ్రహింపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో జూన్ నెల 03/06/2023 శనివారం నుండి 05/06/ 2023 సోమవారం వరకు జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ని ఆహ్వానించిన రంగాపూర్ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ సర్పంచ్ డబ్బికార్ మమత అజయ్ బాస్, కాళ్ళ పాండు, శ్రీనివాస్ రెడ్డి, చిలుకూరి జంగయ్యలి,దిలీప్ రెడ్డి, బాల కృష్ణ, నాగేష్ గౌడ్, ఇటికల గోవర్ధన్ రెడ్డి, సికిందర్ గౌడ్, చిలుకూరి విజయ్ పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టరక్షణకై ఉద్యమిద్దాం



ఇబ్రహింపట్నం మే తేది 20 ప్రజాపాలన ప్రతినిధి: గ్రామీణ ఉపాధి హామీ చట్ట సంరక్షణకై ఉద్యమిద్దాం పట్టణ పేదలకు ఉపాధి పనులు వర్తింపజేయాలని డిమాండ్ మే 25న జరిగే రాష్ట్ర సదస్సు హైదరాబాదులో జరిగే దీక్షలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ చట్ట పనులు ఎత్తివేయాలని కుట్ర చేస్తుంన్నది. అని అమలవుతున్న కొత్తగా నగర పంచాయతీ మున్సిపాలిటీలు కార్పొరేషన్ లో కలిపి పట్టణ పేరుతో కూలీలకు పనిని రాష్ట్ర ప్రభుత్వం పెట్టడం లేదని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ చట్ట సంరక్షణ కోసం జరుగుతున్న దశలవారి ఆందోళనలు పోరాటాలు కూలీల ప్రజా సంఘాల మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని గ్రామీణ ఉపాధి హామీ చట్ట సంరక్షణ అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ వామపక్షాలు కలిసి తెచ్చిన 2005 సంవత్సరంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలో సిపిఎం సిపిఐ పార్టీలు తెచ్చి పెట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వామపక్ష పార్టీలు ప్రజలకు చేయూతనందించే విధంగా చూసిందని కుట్రతో ఈరోజు ఉపాధి హామీ పథకం బిజెపి ప్రభుత్వాలు రద్దు చేయడం చూస్తుందని సరైనది కాదని వామ పక్ష పార్టీలు సిపిఐ సిపిఎం ఉమ్మడి కార్యక్రమాన్ని తీసుకొని రాష్ట్రంలో దేశంలో ప్రజలకు హక్కులు కల్పించే విధంగా కంకణం కడుతున్నాయని అందుకే ఈ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు శివరాల లక్ష్మయ్య తెలిపారు.

## 4 కోట్ల నిధులతో సమీకృత విద్యుత్ భవనం

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి





వికారాబాద్ బ్యూరో 20 మే ప్రజా పాలన : 4 కోట్ల నిధులతో 18000 చదరపు గజాల విస్తీర్ణంలో సమీకృత విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ భవనం నిర్మాణానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. 18 వేల చదరపు గజముల విస్తీర్ణంలో 4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న భవనానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, వికారాబాద్, చేవెళ్ల, శాసనసభ్యులు మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పాతూరి రామ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, వికారాబాద్ ఆర్డీవో విజయ కుమారి, విద్యుత్ శాఖ ఎస్ఈ వి.జయరాజు, డిఈ ఆపరేషన్ సంజీవ్, ఎడి ఆపరేషన్ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే టూ 'యంగ్ టైగర్ ఎన్టీఆర్'




టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇటీవల మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన భారీ బ్లాక్ బస్టర్ మూవీ ఆర్ఆర్ఆర్ లో నటించి పెద్ద సక్సెస్ సొంతం చేసుకున్నారు. ఇక ప్రస్తుతం కొరటాల శివ తో దేవర మూవీ చేస్తున్నారు ఎన్టీఆర్. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ పాన్ ఇండియన్ రేంజ్ లో రూపొందుతుండగా దీనిని యువ సుధా ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. విషయం ఏమిటంటే నేడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ 39వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. కాగా పలువురు ప్రేక్షకులు, అభిమానులు తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ఆయనకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తున్నారు. ఇప్పటికే దేవర మూవీ నుండి రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకోగా మూవీ కూడా గ్రాండ్ రేంజ్ లో తెరకెక్కుతోందని, తప్పకుండా 2024 ఏప్రిల్ 5న రిలీజ్ తరువాత అందరి అంచనాలు మించి సక్సెస్ అవుతుందని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఇక యంగ్ టైగర్ కి మా 123 తెలుగు సైట్ తరపున ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆయన కెరీర్ పరంగా మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నాము.

# దేవర తేడా కొట్టిందో..?



ఎన్.టి.ఆర్ హీరోగా కొరటాల శివ డైరెక్షన్ లో వస్తున్న సినిమా టైటిల్ గా దేవర ఫిక్స్ చేశారు. సముద్రపు రాజుగా ఒళ్లంతా రక్తపు మరకలతో ఎన్.టి.ఆర్ ఉగ్రరూపం తో కనిపిస్తున్నాడు. ఫస్ట్ లుక్ లో తారక్ లుక్స్ ఫ్యాన్స్ కు విపరీతంగా నచ్చేశాయి. ఆర్.ఆర్.ఆర్ తర్వాత ఎన్.టి.ఆర్ కు ఇది పర్ఫెక్ట్ సినిమా అని అంటున్నారు. అయితే ఎక్కడో ఒకచోట కొరటాల శివ మీద డౌట్ మాత్రం అలానే ఉంది. ఆచార్య ముందు వరకు కొరటాల శివ సినిమా అంటే పక్కా హిట్ అనే టాక్ ఉంది. కానీ ఆచార్య ఫ్లాప్ తర్వాత లెక్కలు మారాయి. అదీగాక ఎన్.టి.ఆర్ సినిమా కోసం కథను మార్చి మార్చి రాశారన్న టాక్ కూడా వచ్చింది. ఇక ఫస్ట్ లుక్ కూడా బాగుంది అనిపించి కానీ ఎహే ఇరగదీశారు అనేలా లేదు. అంతేకాదు ఎన్.టి.ఆర్ ఇలా విచిత్ర వేషధారణ ధరించిన సినిమాలన్నీ ఆయనకు రిజల్ట్ లో షాక్ ఇచ్చాయి. అయితే దేవర ఫస్ట్ లుక్ వరకు ఫ్యాన్స్ కి ఐ ఫీస్ట్ అందించింది.సినిమా కాన్సెప్ట్ కరెక్ట్ గా కుదిరితే మాత్రం సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండే ఛాన్స్ ఉంది. కానీ ఆర్.ఆర్.ఆర్ తర్వాత ఎలాగైనా పాన్ ఇండియా సినిమా తీయాలనే ఆలోచనతో దేవర తీస్తే మాత్రం చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.దేవర టైటిల్ పోస్టర్ మాత్రం అదుర్స్ అనిపించేలా ఉంది. పోస్టర్ లో ఎక్కువగా బ్లాక్ డామినేటెడ్ గా ఉంది. అంతేకాదు సినిమాలో ఎన్.టి.ఆర్ ఇంటెన్స్ మాక్సిమం సీరియస్ మూడ్ లోనే ఉండబోతుందని అర్థమవుతుంది. సినిమా కథ కథనం ఎలా ఉన్నా ఎన్.టి.ఆర్ కు ఆర్.ఆర్.ఆర్ తర్వాత ఆ రేంజ్ హిట్ బొమ్మగా దేవర పడితే ఆ లెక్క సరిపోతుంది. అలా కాకపోతే మాత్రమే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కొరటాల శివ ఈ సినిమాతో నిజంగానే తనని తాను ప్రూవ్ చేసుకోవాలి. సినిమా అన్ని అనుకున్నట్లుగా జరిగితే బెటరే కానీ ఏమాత్రం తేడా కొట్టినా సరే కొరటాల శివ కెరీర్ రిస్క్ లో పడే అవకాశం ఉంది. సో ఆ జాగ్రత్త తోనే దేవరని తెరకెక్కిస్తున్నాడని చెప్పొచ్చు. ఇక సినిమా పోస్టర్ చూసి ఆహా ఓహో అనడం కన్నా రిలీజ్ అయ్యాక అంచనాలను మించి ఉంటే అప్పుడు విజిల్స్ వేయడం కాదు సీటీలు చించినా సరే దానికి ఒక అర్థం ఉంటుందని చెప్పొచ్చు.

# సుడిగాలి సుధీర్ నెక్స్ట్ మూవీ టైటిల్ ఫిక్స్




యువ నటుడు సుడిగాలి సుధీర్ ప్రస్తుతం అటు బుల్లితెర పై అలానే ఇటు సినిమాల్లో మంచి క్రేజ్ తో దూసుకెళ్తున్నారు. ఇటీవల ఆయన నటించిన గాలోడు సినిమా మంచి విజయం అందుకుంది. మరోవైపు కాలింగ్ సహస్ర మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. ఇక తాజాగా నరేష్ కుప్పిలి దర్శకత్వంలో ఒక మూవీ అనౌన్స్ చేసారు సుధీర్.దివ్య భారతి హీరోయిన్ గా నటిస్తున్న ఈమూవీ యొక్క టైటిల్ ని నేడు సుధీర్ బర్త్ డే సందర్భంగా అనౌన్స్ చేసారు. కాగా ఈ మూవీకి G.O.A.T అనే టైటిల్ ఫిక్స్ చేసారు, గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అనేది ఉప శీర్షిక. మహాతేజ క్రియేషన్స్, లక్కీ మీడియా సంస్థల పై చంద్ర శేఖర్ రెడ్డి మొగుళ్ల, బెక్కం వేణుగోపాల్ దీనిని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ యొక్క షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో జరుగుతోంది. తప్పకుండా మూవీ అందరినీ ఆకట్టుకుంటుందని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# ఆదిపురుష్ కోసం జై శ్రీరామ్ ర్యాలీ



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరో గా ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ఆదిపురుష్. రామాయణం కథ ఆధారంగా తెరకెక్కిన ఈ మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల లో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ మూవీ ప్రమోషన్స్ గట్టిగా జరుగుతున్నాయి. ప్రేక్షకుల ముందుకి వచ్చిన ఆదిపురుష్ ట్రైలర్ విశేషంగా ఆకట్టుకుంది.ఇప్పుడు ఈ మూవీ నుంచి నెక్స్ట్ సాంగ్స్ కి ప్రేక్షకులకి అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఆదిపురుష్ నుంచి జై శ్రీరామ్ సాంగ్ ని ఈ రోజు సాయంత్రం ఐదు గంటలకి లాంచ్ చేయనున్నారు. ఈ సాంగ్ లాంచింగ్ సందర్భంగా డార్లింగ్ ప్రభాస్ ఫ్యాన్స్ వినూత్న ప్రమోషనల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇండస్ట్రీలో ఇప్పటి వరకు ఏ సినిమాకి చేయని విధంగా బైక్ ర్యాలీతో జై శ్రీరామ్ జెండాలు పట్టుకొని పట్టణాలలో పెద్ద ఎత్తున ర్యాలీకి సిద్ధమయ్యారు.రెండు తెలుగు రాష్ట్రాలలో ఆదిపురుష్ సినిమాకి మరింత హైప్ తీసుకొచ్చే ప్రమోషన్ లో భాగంగా డైరెక్ట్ గా ఫ్యాన్స్ రంగంలోకి దిగడం విశేషం. ఇక భారీగా ప్రతి సిటీలో శని ఆదివారాలలో బైక్ ర్యాలీకి ప్రభాస్ డై హార్ట్ ఫ్యాన్స్ పిలుపునిచ్చారు. తెలంగాణ లో నిజామాబాద్ వరంగల్ హైదరాబాద్ సిటీస్ లో ఈ బ్యాక్ ర్యాలీ జరగనుంది.అలాగే తిరుపతి శ్రీకాకుళం జిల్లాలలో ఈ బైక్ ర్యాలీని భారీ ఎత్తున నిర్వహించడానికి రెడీ అయ్యారు. ఇంకా మరికొన్ని సిటీస్ లో కూడా జరగనుంది అని ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ క్లారిటీ ఇవ్వడం విశేషం. ఈ బైక్ ర్యాలీలో జై శ్రీరామ్ జెండాలు పట్టుకొని స్లొగన్స్ తో ఫ్యాన్స్ సందడి చేయనున్నారు. మొత్తానికి ఆదిపురుష్ ప్రమోషన్స్ కోసం ప్రభాస్ ఫ్యాన్స్ డైరెక్ట్ గా రంగంలోకి దిగి సినిమాకి ఊపు తీసుకొచ్చే ప్రయత్నం చేయడం విశేషం.జూన్ 11న ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ ని తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించనున్నారు. ఇక జూన్ 13న స్పెషల్ ప్రీమియర్స్ షోలు వేయాలని అనుకున్న ముందుగా రిలీజ్ అయితే మరల ఇబ్బంది అవుతుందని భావించి వాటిని చిత్ర యూనిట్ క్యాన్సిల్ చేసింది. డైరెక్ట్ గా జూన్ 16న మిడ్ నైట్ షోలతో సినిమా బిగ్ స్క్రీన్స్ పై సందడి చేయనుంది.

# కొరటాల రియల్ లైఫ్ లో విలువలున్న శ్రీమంతుడు!



స్టార్ డైరెక్టర్ కొరటాల శివ సక్సెస్ లు గురించి చెప్పాల్సిన పనిలేదు. నేటి టాప్ -5 స్టార్ డైరెక్టర్లలో కొరటాల ఒకరు. రైటర్ గా ప్రస్థానం ప్రారంభించి దర్శకుడిగా ఎదిగాడు. స్వయానా పోసాని కృష్ణ మురళీకి మేనల్లు కావడం! అతని కెరీర్ కి కొంతవరకూ కలిసొచ్చింది. మామ దగ్గరే అసిస్టెంట్ గా ప్రయాణం ప్రారంభించి అతను సైతం ఊహించనంత ఎత్తుకు ఎదిగాడు. ఇదంతా కేవలం కొరటాల ట్యాలెంట్ తో మాత్రమే సాధ్యమైంది.పోసాని మేనల్లుడని కొరటాలకి అవకాశాలేవి వెతుక్కొంటు రాలేదు. అతని ప్రతిభని గుర్తించి వచ్చిన అవకాశాలే. శ్రీమంతుడు,జనతా గ్యారేజ్ లాంటి సినిమాలతో కొరటాలలో సెన్సిబుల్ యాంగిల్ బయట పడింది. ఆ రెండు సినిమాలతో కొరటాల రియాల్టీ ఇదని అర్థమైంది. రెండు సినిమాల్లో కొన్ని కామన్ పాయింట్లు కనిపిస్తాయి. వ్యక్తిగతంగా కొరటాల కొన్ని విలువలు పాటిస్తారు.తాజాగా అలాంటి సందర్భం ఒకటి బయటకు వచ్చింది. సాధారణంగా స్టార్ డైరెక్టర్ అయిన తర్వాత కొందరిలో మాట తీరు..ప్రవర్తనా తీరు మారుతుంది. ఎదిగిన తర్వాత తెలిసిన వాళ్లు కంటపడినా తప్పించుకునే వాళ్లు చాలా మంది ఉంటారు. కలిస్తే ఎక్కడ అవకాశం అడుగుతాడోనని? వాళ్లకి ఎలాంటి సమాధానం చెప్పాలో తెలియక తప్పించుకుంటారు. మరికొంత మంది తెలిసినా పట్టించుకోకుండా పోతుంటారు.కానీ కొరటాల మూడవ రకానికి చెందిన వారు. కొరటాల డైరెక్టర్ కాక ముందు..డైరెక్టర్ అయిన తర్వాత ఎలా ఉన్నారు అనడానికి ఈ సన్నివేశం మంచి ఉదాహరణగా చెప్పొచ్చు. పరిశ్రమలో తిరిగే ఓ యువకుడుకి కొరటాల డైరెక్టర్ కాకముందే అన్నపూర్ణ స్టూడియోలో పరిచయం ఏర్పడింది. అప్పుడు చాలా సాధారణంగా ఇద్దరు మాట్లాడుకున్నారు. కట్ చేస్తే కొన్నాళ్లకి కొరటాల పెద్ద డైరెక్టర్ అయ్యారు. ఆ క్రమంలోనే ఆయన దర్శకత్వం వహించిన భరత్ అనే నేను రిలీజ్ అయి పెద్ద సక్సస్ అయింది. అయితే ఈ సినిమా ఈవెంట్ లో తన పాత పరిచయ స్తుడ్ని గుర్తు పట్టి మరీ కొరటాల పలకరించారుట. ఎలా ఉన్నారు? ఏం చేస్తున్నారు? వంటి వివరాలు అడిగి తెలుసుకుని..వెంటనే మేనేజర్ ని పిలిపించి అతని నెంబర్ తీసుకుని ఎప్పుడు అతను తనని కలవాలన్నా వెంటనే అపాయింట్ మెంట్ ఇవ్వు అని..ఫోన్ చేసి విషయం వెంటనే నాకు చెప్పు అని కొరటాల అన్నారుట. ఓ సాధారణ వ్యక్తి కోసం కొరటాల ఆ రోజు అంతలా తపించి మాట్లాడటం అంటే గ్రేట్ కదా. అంత అవసరం ఆయనకేముంది. అందుకే కొరటాల విలువలున్న శ్రీమంతుడయ్యారు.




# మాస్ లుక్ లో ఫ్యాన్స్ ని థ్రిల్ చేయనున్న సూపర్ స్టార్ మహేష్ ?



టాలీవుడ్ టాప్ స్టార్స్ లో ఒకరైన సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ తో ఎస్ఎస్ఎంబి 28 మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ మూవీని హారికా హాసిని క్రియేషన్స్ సంస్థ పై సూర్యదేవర రాధాకృష్ణ గ్రాండ్ లెవెల్లో నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ ఇప్పటికే కొంతమేర షూటింగ్ పూర్తి చేసుకోగా నెక్స్ట్ షెడ్యూల్ ని జూన్ 7 నుండి ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. సూపర్ స్టార్ కృష్ణ గారి జయంతి సందర్భంగా మే 31న ఎస్ఎస్ఎంబి 28 ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేయనున్నారు మేకర్స్. కాగా లేటెస్ట్ టాలీవుడ్ బజ్ ప్రకారం ఈ గ్లింప్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు లుంగీ తో మాస్ లుక్ లో ఫ్యాన్స్ ని థ్రిల్ చేయనున్నారట. అలానే గ్లింప్స్ లో థమన్ బీజీఎమ్ కూడా అదరగొట్టనున్నారని, మొత్తంగా అయితే ఈ మూవీ గ్లింప్స్ అందరి అంచనాలు అందుకునేలా కట్ చేస్తున్నారని అంటున్నారు. కాగా ఈ మూవీని 2024 జనవరి 13న విడుదల చేయనున్నారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989